ఈనాడు
జగిత్యాల
ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

ముసురుకున్న వర్షం... కర్షకుల హర్షం

ఆరుతడి పంటలు, వరికి మేలు


సారంగాపూర్ మండలం అర్పపల్లిలో మత్తడిదుముకుతున్న పటేల్‌కుంట

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితుల్లో తల్లడిల్లుతున్న జగిత్యాల జిల్లాలో ముసురు వర్షం ప్రజలను ముఖ్యంగా రైతులను సంతోషానికి గురిచేస్తోంది. ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో జిల్లాలో వర్షం కురుస్తోంది. ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీవరకు సరాసరిగా 40 మి.మీ వర్షం కురవగా శనివారం మాత్రం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ భారీవర్షం కురిసింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలాలను బట్టి 33 మి.మీ నుంచి 60 మి.మీ.కుపైగా వర్షం కురిసింది. ముసురు వర్షం కురవడంతో వర్షపునీరు భూమిలోకి నెమ్మదిగా ఇంకి భూగర్భ జలమట్టం పెరిగే వీలుండగా సారంగాపూర్, బీర్‌పూర్ తదితర మండలాల్లోని కొన్ని నీటి వనరుల్లోకి నీరు చేరింది. జిల్లాలో జూన్ నుంచి ఇప్పటివరకు 630.4 మి.మీ సాధారణ వర్షపాతం ఉండగా 34 శాతం లోటుగా 413.7 మి.మీ వర్షం కురిసింది. ప్రస్తుత ముసురుతో వర్షపాతం పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలోని 15 మండలాల్లో 20-59 శాతం మిగతా2లో..

నిండా నిర్లక్ష్యం..
వెనకబడిన సంక్షేమం!





బీసీ వసతి గృహాల్లో సమస్యలు.. విద్యార్థుల అవస్థలు
పట్టించుకోని అధికార యంత్రాంగం

వెనకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. విద్యాసంవత్సరానికి ముందే సమస్యలు గుర్తించి చర్యలు తీసుకున్నప్పటికీ, పరిష్కారంలో మాత్రం జాప్యం తప్పడం లేదు. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వల్ల వసతిగృహాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని బీసీ సంక్షేమ వసతిగృహాలపై 'న్యూస్‌టుడే' కథనం.

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే

జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల వసతిగృహాలు 10, కళాశాల వసతిగృహాలు మరో 6 ఉండగా, వీటిలో పాఠశాల విద్యార్థులు 770 మంది వరకు, కళాశాల వసతిగృహాల్లో మరో 800 మంది విద్యార్థులు ఉంటున్నారు. మొత్తం కలిసి జిల్లాలో బీసీ వసతిగృహాలు ఉండగా, వీటిలో 1570 మంది వరకు విద్యార్థులు ఉంటున్నారు. ప్రభుత్వం వీరి సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.

నిధులు మంజూరైనా ముచ్చట తీరదేం?

బీసీ వసతిగృహాల్లో తిష్ట వేసిన సమస్యలపై దృష్టి సారించిన కలెక్టర్, డాక్టర్ ఎ.శరత్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రతి వసతిగృహానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వసతిగృహ సంక్షేమాధికారుల నివేదిక మేరకు చేపట్టాల్సిన మరమ్మతులు, వసతుల కల్పన తదితరాల కోసం రూ.19 లక్షలు మంజూరు చేశారు. అత్యవసరంగా పనులు పూర్తి చేసేందుకు వీలుగా టెండర్ల ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో మాత్రం సంబంధిత పనులేవీ ముందుకు సాగడం లేదు. గుత్తేదార్ల జాప్యం కారణంగా వసతిగృహాల అభివృద్ధి పనులు పడకేశాయని నిర్వాహకులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికీ పలు వసతిగృహాలు మరమ్మతులకు నోచుకోకపోగా, కనీసం కిటికీలకు జాలిలు సైతం బిగించకపోవడంతో విద్యార్థులు మిగతా2లో..


గదిలో దుమ్ము పడుతున్న డ్రమ్ములు, బకెట్లు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సురేందర్



జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు బోధనోపకరణాల చేత ఉత్తమ బోధన అందిస్తూ గుర్తింపు పొందిన జగిత్యాల మండలం మోరపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కందుకూరి సురేందర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. జగిత్యాల విద్యానగర్‌కు చెందిన కందుకూరి సురేందర్ గత నాలుగేళ్లుగా మోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తుండగా ఆయన 2009లో రాష్ట్ర అవార్డును అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య చేతులమీదుగా అందుకోగా.. పలు జిల్లా అవార్డులను సైతం పొందారు. వచ్చే నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున దిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డును అందుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

నిండా నిర్లక్ష్యం.. వెనకబడిన సంక్షేమం!

(మొదటి పేజీ తరువాయి) దోమల బెడదతో బాధపడుతుంటం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

గదుల్లో మూలుగుతున్న సామగ్రి

వసతిగృహాల విద్యార్థులకు సౌకర్యం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన సామగ్రి రెండు నెలలు దాటినా నేటికీ వసతిగృహాలకు చేరలేదు. స్టోరేజీ డ్రమ్ములు, బ్యాగులు తదితరాలు పంపిణీకి నోచుకోక గదుల్లోనే మూలుగుతున్నాయి. ఇంకొద్ది రోజులయితే అవన్నీ పంపిణీ చేసేందుకు వీలు లేకుండా నిరుపయోగంగా మారే పరిస్థితులు ఎదురు కానున్నప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఓ వైపు విద్యార్థులు అవస్థలు పడుతుంటే మరో వైపు అధికారులు స్తబ్దుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.



గదుల్లో మూలుగుతున్న శుద్ధజల ప్లాంట్లు, బ్యాటరీ, ఇన్వర్టర్లు

కానరాని కార్పొరేట్ హంగులు!

జిల్లాలోని బీసీ వసతిగృహాల విద్యార్థులకు సౌకర్యంగా కార్పొరేట్ స్థాయిలో హంగులు కల్పించేందుకు చొరవ చూపిన కలెక్టర్ ఎ.శరత్ వసతిగృహ భవనాలకు ఒకే విధమైన రంగులు, వంట గదులు, పడక గదుల ఆధునికీకరణ కోసం విస్తీరం మేరకు ఒక్కో వసతిగృహానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల చొప్పున మంజూరిచ్చారు. దీంతో పాటు అధికారులకు ల్యాప్‌టాప్‌లు, వసతిగృహాల్లో బయోమెట్రిక్ విధానం, విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఇన్వర్టర్లు, బ్యాటరీలు, ఆర్వో సిస్టం కలిగిన మంచినీటి శుద్ధి యంత్రాలు, చాపలు, పుస్తకాలు, బ్యాగులు, ప్రతి గదికి నాలుగైదు చొప్పున 500 వరకు అద్దాలు, ట్రంకు పెట్టెలు తదిరాలను కొనుగోలు చేశారు. అయితే ఇవన్నీ దిగుమతి అయినప్పటికీ, నేటికీ వసతిగృహాలకు చేరక గదుల్లోనే పేరుకుపోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

విద్యార్థులకు తప్పని అవస్థలు

సమస్యలను గుర్తించి వసతిగృహ సంక్షేమాధికారులు సమర్పించిన నివేదికలన్నీ బుట్టదాఖలు కావడంతో విద్యార్థుల సమస్యలు తీరడం లేదు. నాణ్యమైన తాగునీరు లేక విద్యార్థులు రోగాల బారిన పడుతుండగా, కనీసం కొత్త ఫ్యాన్లు బిగించే అవకాశం లేకపోవడంతో సంక్షేమాధికారులే పాత వాటిని మరమ్మతు చేయించి వినియోగించాల్సిన పరిస్థితి నెలకొంది. కిటికీలకు అద్దాలు లేకపోగా, దోమలు రాకుండా జాలిలు సైతం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడం, వసతిగృహాల చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో దోమలు పెరిగి విద్యార్థులు తరచూ జ్వరాల బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది.

వైద్య పరీక్షలు హుళక్కే!

వసతిగృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు రక్త హీనత, జలుబు, దగ్గు, జ్వరం తదితర బారిన పడినపుడు జాప్యం జరగకుండా తక్షణం సేవలందించేందుకు కనీసం నెలకు రెండుసార్లు వైద్యులు వసతిగృహాలకు వచ్చి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ విధానం అత్యధిక వసతిగృహాల్లో అమలు కావడం లేదు. కొన్ని వసతిగృహాల్లో సంక్షేమాధికారులు ప్రత్యేకంగా చొరవ చూపి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయిస్తుండగా, తక్కిన వాటిలో ఆ మాత్రం కూడా కానరావడం లేదు. విద్యార్థులు వసతిగృహాలను వదిలి అత్యధిక రోజులు సెలవు పెట్టి ఇళ్లక వెళ్లాల్సిన పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. విద్యార్థులు కోలుకునేందుకు ఎక్కువ సమయం పడుతుండగా, చదువును సైతం దూరమవుతున్నారు.

తనిఖీలు చేపట్టాక పంపిణీ

-నరేందర్, ఆర్డీవో, ఇన్‌ఛార్జి సంక్షేమాధికారి

మంజూరు చేసిన పరికరాలు తదితరాలు పంపిణీ చేయని విషయం దృష్టికి వచ్చింది. కలెక్టర్ ఎ.శరత్ అదేశాల మేరకు తనిఖీ బృందాలను ఏర్పాటు చేశాం. వాటిని పరిశీలించిన వెంటనే వసతిగృహాలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. అన్ని మరమ్మతులు సైతం సత్వరం పూర్తిచేసేలా దృష్టి సారిస్తా.



ప్రజా ప్రతినిధులతో మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్

ప్రగతి పరుగులు పెట్టాలి

రాజధానిలో జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం

ఈనాడు, కరీంనగర్: పనులకు సంబంధించి ప్రకటనలు ఇస్తున్నాం.. వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలవుతున్నాయి... నిధులు మంజూరవుతున్నాయి. పనులు మాత్రం కావడం లేదు. ఇక ముందు ఈ పరిస్థితి ఉండకూడదు. ఏడాదిలోనే అనుకున్న పనులన్నీ పూర్తి కావాలి. ప్రగతి పరుగులు పెట్టాలని ప్రజా ప్రతినిధులు నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్, ఎంపీలు కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్, రాష్ట్ర సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, కోరుట్ల, పెద్దపల్లి, మంథని శాసనసభ్యులు గంగుల కమలాకర్, వొడితెల సతీశ్‌బాబు, బొడిగె శోభ, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, ఎమ్మెల్సీలు భానుప్రసాదరావు, నారదాసు లక్ష్మణరావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, తెరాస జగిత్యాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్ హైదరాబాద్‌లోని మంత్రి ఈటల రాజేందర్ గృహంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. నిధులు తెచ్చినా సకాలంలో టెండర్లు పిలవడం లేదని.. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ప్రయోజనం లేకుండా పోతుందనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమైంది. ఇప్పటి వరకు జీవోలు విడుదలైన ప్రతి పనికి వెంటనే టెండర్లు పిలవాలని ఏడాదిలోనే ఆ పనులన్నీ పూర్తి చేయాలని, ప్రతి నియోజకవర్గంలో కొత్తగా 20 నుంచి 30 కిలోమీటర్ల అదనంగా పంచాయతీరాజ్ రోడ్లు నిర్మించాలని,రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి వారంలో టెండర్లు పూర్తిచేయాలని తీర్మానించారు. గుత్తేదారులు ముందుకు రాకుంటే వారిని ఒప్పించే బాధ్యత మంత్రి ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో మహిళా సంఘాలు, కుల సంఘాల భవనాలు నిర్మాణాలకు రూ.5 కోట్ల చొప్పున కేటాయించి నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసేందుకు కృషిచేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయాల అమలు... పనుల తీరును సమీక్షించేందుకు ప్రతి వారం ఒక నియోజకవర్గ కేంద్రంలో సమావేశమవాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి

కలెక్టర్ డాక్టర్ శరత్

జగిత్యాల, న్యూస్‌టుడే: గణేష్ ఉత్సవాలు, బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శనివారం విరూపాక్షి గార్డెన్స్‌లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. . నెలరోజుల వ్యవధిలో వచ్చే రెండు పండగలను హిందు, ముస్లింల సోదరులు సోదరభావంతో జరుపుకుని జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. గణేష్ మండపాలకు విద్యుత్తు, పోలీసుశాఖ అనుమతులు పొందాలని సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ అనంతశర్మ మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వహకుల వివరాలను ముందుగానే సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఇవ్వాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. సంయుక్త కలెక్టర్ ముషారఫ్ ఫారుఖి, ఆర్డీవో డాక్టర్ నరేందర్, జగిత్యాల, మెట్‌పల్లి డీఎస్పీలు పుల్ల కరుణాకర్, నల్లమల్లారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు, వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ముసురుకున్న వర్షం... కర్షకుల హర్షం

(మొదటి పేజీ తరువాయి) లోటు వర్షముండగా 3 మండలాల్లో 19 శాతం లోటువర్షముంది. మొత్తమ్మీద రాష్ట్రంలో లోటు వర్షపాత జిల్లాగా జగిత్యాల ఉండగా ప్రస్తుత అల్పపీడన వర్షం పంటలకు మేలు కలిగిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. వర్షంతో నాట్లువేసిన వరి త్వరగా నాటుకునే అవకాశముండగా కంది, పెసర, మినుము, మక్క, సోయాబీన్, పత్తి, పసుపు తదితర అన్నిరకాల పంటలకు వర్షం ఎంతగానో మేలు కలిగిస్తుంది. ఎదిగేదశలోని లేతపైర్లు కాబట్టి వర్షంతో చీడపీడల ఉధ్భృతితగ్గి పైర్లు ఏపుగా పెరుగుతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. జిల్లాలో ఖరీఫ్ పంటల సాధారణ సాగు విస్తీర్ణం 1,24,234 హెక్టార్లుండగా ఇప్పటివరకు 64 శాతంగా 79,719 హెక్టార్లలో పంటలను విత్తుకున్నారు. ప్రస్తుత వర్షాన్ని వినియోగించుకుని రైతులు ఈనెలాఖరు వరకు వరినాట్లు ముమ్మరంగా వేయనున్నారు. వరి సాధారణ సాగు 41,669 హెక్టార్లకుగాను ఇప్పటివరకు 25,190 హెక్టార్లలోనే నాట్లువేశారు. వరినార్లు పోసుకుని ఉండటం, నాట్లకు అదునుండటంతో వరిసాగు గరిష్ఠ విస్తీర్ణానికి చేరుతుందని భావిస్తున్నారు. మక్కసాగు 22,702 హెక్టార్లకుగాను 19,253 హెక్టార్లలో విత్తుకోగా పసుపును 12,280 హెక్టార్లకుగాను 11,845 హెక్టార్లలో విత్తుకున్నారు. పత్తివిస్తీర్ణం 16,024 హెక్టార్లుండగా ఇప్పటి వరకు 14,046 హెక్టార్లలో వేశారు. మొత్తానికి ప్రధానపంటలను, వర్షాధారంగా, నీటివసతి కింద ఆలస్యపు ఖరీఫ్ పంటలుగా మక్క, నువ్వులు, పొద్దుతిరుగుడు, జొన్న, సజ్జ, వేరుసెనగ తదితర పంటలను విత్తుకునే అవకాశం ఉండటంతో అన్నిపంటల సాగు 90 శాతం దాటుతుందని అంచనా వేస్తున్నారు.

ఎస్సారెస్పీకి పరిమితంగా వరదనీరు

జిల్లా వరదాయిని శ్రీరామ్‌సాగర్ జలాశయంలోకి శనివారం స్వల్పంగా వరదనీరు వచ్చి చేరుతోంది. ఉదయం 6 గంటల వరకు 500 క్యూసెక్కుల చొప్పున వరదనీరు రాగా సాయంత్రంవరకు వెయ్యి క్యూసెక్కులకు పెరిగింది. గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షం కురుస్తుండటంతో కొద్దిమొత్తంలో వరదనీరు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. బాబ్లీ గేట్లు తెరిచినప్పట్నుంచి ఇప్పటివరకు 50 రోజుల్లో కేవలం 1.592 టీఎంసీ వరదనీరు మాత్రమే వచ్చిచేరింది. శ్రీరామ్‌సాగర్ జలాశయం గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 90.313 టీఎంసీలుకాగా ప్రస్తుతం 9.214 టీఎంసీల నీరు నిల్వఉంది. నిరుడు సరిగ్గా ఇదేరోజున 40.203 టీఎంసీల నీరుండగా తదుపరి భారీ వర్షాలతో ప్రాజెక్టు నిండి వరదగేట్లను సైతం పలుమార్లు పైకెత్తాల్సి వచ్చింది. దీంతో ఈసారి కూడా ఇప్పట్నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు భారీవర్షాలు కురిసి ఎస్సారెస్పీలోకి నీరువస్తుందని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

వైద్య పరీక్షల తర్వాతే టీకా


జగిత్యాల, న్యూస్‌టుడే: జిల్లాలో తట్టు, రుబెల్లా నివారణ టీకా వైద్య పరీక్షల తర్వాతే వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ఈ విషయమై తల్లిదండ్రులకు విస్తృత ప్రచారం కల్పించాలని ఒకే టీకా వల్ల రెండు ప్రయోజనాలు ఇంతకు ముందు ఎప్పుడూ లేదన్నారు. వాక్సిన్ వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారన్న ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మల్యాలలో శరణ్య అనే విద్యార్థిని వాక్సిన్‌తో అస్వస్థతకు గురికాలేదని అంతకుముందే అస్వస్థతతో ఉందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి పంపించామని కోలుకుందన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి పరిశీలించి వాక్సిన్ వేయాలని సిబ్బందికి అవగాహన కల్పించేందుకు సోమవారం సాయంత్రం సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో స్వైన్‌ఫ్లూ లేదు: జగిత్యాల జిల్లాలో స్వైన్‌ఫ్లూ లక్షణాలు లేవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోరుట్లకు చెందిన ఎక్కలదేవి ప్రకాష్ (43) దగ్గు, జ్వరంతో ఆస్పత్రిలో చేరాడని పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారని ఈ విషయమై శనివారం ఆస్పత్రి నిపుణులతో మాట్లాడినట్లు కలెక్టర్ తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు వైద్య సేవల విషయం తన దృష్టికి తెచ్చారని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు ఎవరైన దీర్ఘకాల వ్యాధులతో అస్వస్థతకు గురై వస్తే వెంటనే వైద్య సేవలందించాలని ఒక వేళ ఇబ్బందికర పరిస్థితులున్న వారిని రోజుల తరబడి ఇక్కడే ఉంచకుండా మెరుగైన వైద్యం కోసం పంపించాలని జిల్లాలోని వైద్యాధికారులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ధర్మపురి, న్యూస్‌టుడే: కారులో అక్రమంగా తరలిస్తున్న కలపను శనివారం ధర్మపురి శివారంలో అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి కమ్మునూర్ వంతెన మీదుగా ఏపీ 15, 1469 నెంబరు కారులో 5 టేకు దుంగలను తరలిస్తుండగా, ధర్మపురి పట్టణ శివారులోని నక్కలపేట మార్గంలో అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్న కలప విలువ రూ.18,143 ఉంటుందని, నిందితులు పరారీలో ఉన్నట్లు అటవీ శాఖ క్షేత్ర అధికారులు తెలిపారు. ధర్మపురి సెక్షన్ అటవీ క్షేత్ర అధికారి సురేందర్, బీట్ అధికారి మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టమైనా.. ఇష్టంగా..!



బొగ్గు గనిలో పని చేస్తున్న కార్మికులు

బొగ్గు వెలికితీతలో ప్రతిభచూపిన కార్మికులు ఆర్జీ-3,ఏపీఏల్లో ఉత్తమ ఉద్యోగులుగా సత్కారం

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: ఉద్యోగులందరు విధులను నిర్వహించటం సాధారణమే. కాని కొందరు ఉద్యోగులు మాత్రం విధి నిర్వహణలో తమ ప్రతిభను కనబరుస్తూ ప్రత్యేక గుర్తింపును పొందటంతోపాటు తద్వారా సంస్థకు ప్రయోజనం చేకూర్చుతుంటారు. విధుల్లో ప్రతిభ చూపుతూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తున్న కార్మికులను సింగరేణి యాజమాన్యం ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేస్తుంది. వీరిని ప్రతి సంవత్సరం గణతంత్ర, స్వాతంత్ర్య వేడుకల్లో సత్కరించటం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు ఇస్తోంది. దీనిలో భాగంగా ఈ యేడాది ఆర్జీ-3, ఏపీఏ నుండి పది మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిన యాజమాన్యం ఈ నెల 15న సెంటినరీకాలనీలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సత్కరించింది. ఉత్తమ ఉద్యోగులుగా సత్కారాన్ని అందుకొన్న ఉద్యోగులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.

బొగ్గు రవాణాలో ప్రతిభ

-మచ్చ రాంచందర్‌రెడ్డి(ఈపీ ఆపరేటర్, ఓసీపీ-2)



సింగరేణి ఓసీపీ-2లో ఈపీ ఆపరేటర్ మచ్చ రాంచందర్ రెడ్డి క్రమం తప్పకుండా విధులకు హాజరుకావటంతోపాటు డంపర్‌తో అత్యధికంగా బొగ్గు, ఓబీ ట్రిప్పులను తరలించటం ద్వారా బొగ్గు ఉత్పత్తిలో భాగస్వాములవుతున్నారు. విధి నిర్వహణలో రక్షణకు ప్రాధాన్యతను ఇవ్వటంతోపాటు అనుకున్న విధంగా రవాణాను పూర్తిచేయటం ద్వారా అధికారుల ప్రశంసలను అందుకొంటున్నారు. ఓసీపీ-2లో 11490 ఓబీ (మట్టి), 3235 ట్రిప్పుల బొగ్గును రవాణా చేయటం ద్వారా తన ప్రతిభను చాటుకొన్నారు. 2015లో ప్రాంతీయస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా సత్కారాన్ని అందుకొని తోటి కార్మికులకు స్ఫూర్తిగా నిలిచారు. మరింత ఉత్సాహంగా పనిచేసిన రాంచందర్‌రెడ్డిని ఈసారి ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ నుండి ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తానంటున్నారు రాంచందర్‌రెడ్డి.

సాంకేతిక ప్రతిభలో మేటి -పులి కొండాల్‌రెడ్డి (ఈపీ ఎలక్ట్రిషియన్, ఓసీపీ-2)



ఓసీపీ-2లో ఈపీ ఎలక్ట్రిషియన్‌గా విధులను నిర్వహిస్తున్న పులి కొండాల్‌రెడ్డి తన సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల్లోని సాంకేతిక లోపాలను సత్వరమే సరి చేస్తారు. పనికి రాదనుకొన్న డ్రిల్‌మిషన్ యంత్రంలోని ఆర్‌ఈఎల్ సర్క్యూట్‌ను మరమ్మతులు చేయటం ద్వారా వినియోగంలోకి తీసుకొచ్చి నూతనంగా విడిభాగాన్ని కొనుగోలు చేసే అవసరాన్ని తప్పించారు. ఎక్స్‌వేటర్‌లో ట్రిప్పింగ్ అలైన్‌మెంట్‌ను మార్పు చేయటం ద్వారా యంత్రాల్లో తరచూ సాంకేతిక లోపం తలెత్తకుండా నివారించగలిగారు. నైపుణ్యంతో యంత్రాల్లో తలెత్తుతున్న లోపాలను సరిచేయటాన్ని పరిగణలోకి తీసుకొన్న యాజమాన్యం ఇతన్ని ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు.

ఎస్‌డీఎల్ ఆపరేటర్‌గా రాణింపు

-బొంపల్లి వెంకటేశ్వర్‌రావు (ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్, ఏఎల్‌పీ)



అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్ బొంపల్లి వెంకటేశ్వర్‌రావు క్లిష్టతరమైన ప్రాంతాల్లో కష్టపడి పనిచేస్తారు. లాంగ్‌వాల్ ప్యానెల్-1 ఫేజ్‌ల పురోగతి పనుల్లో భాగంగా ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ యంత్రంతో వేగవంతంగా బొగ్గును రవాణా చేయటం ద్వారా అధికారులతో అభినందనలను అందుకొంటున్నారు. క్రమం తప్పకుండా విధులకు హాజరుకావటం, రక్షణతో బొగ్గును రవాణా చేయటాన్ని పరిగణలోకి తీసుకొన్న యాజమాన్యం వెంకటేశ్వర్‌రావును ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి సత్కరించింది.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి తోడ్పాటు -జంగ కొమురారెడ్డి(హెడ్ ఓవర్‌మెన్, జీడీకే పదోగని)



జీడీకే పదోగనిలో హెడ్‌ఓవర్‌మెన్‌గా రక్షణతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయించటం ద్వారా జంగ కొమురారెడ్డి అధికారుల నుండి ప్రశంసలను అందుకొంటున్నారు. గతంలో బ్లాస్టింగ్ గ్యాలరీ, నాలుగు సీమ్‌ల ఫేజ్‌ల నుండి అత్యధికంగా బొగ్గును వెలికితీయటంలో కీలకపాత్ర పోషించారు. కార్మికులతో సఖ్యతగా వ్యవహరిస్తూ వారితో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటంలో మంచి పేరు సంపాదించుకొన్నారు. ఎంతటి క్లిష్టమైన పనిస్థలాలు ఉన్నా బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తున్న కొమురారెడ్డిని ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసిన యాజమాన్యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా సత్కరించింది.

సమర్థవంతంగా విధుల నిర్వహణ

చిప్ప శ్రీనివాస్ (ఓవర్‌మెన్, ఏఎల్‌పీ)



ప్రతిష్టాత్మక అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఓవర్‌మెన్ విధులను సమర్థవంతంగా నిర్వహించటం ద్వారా అధికారుల అభినందనలను అందుకొంటున్నారు చిప్ప శ్రీనివాస్. ఏఎల్‌పీలోని లాంగ్‌వాల్ ప్యానెల్-1 పురోగతితోపాటు ప్యానెల్‌లోని బొగ్గును వెలికితీయటంలో శ్రీనివాస్ కీలకపాత్ర వహించారు. క్లిష్టతరమైన పనిస్థలాల్లోనూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయటంలో ప్రముఖపాత్ర వహించారు. కార్మికులతో సత్సంబంధాలు, సంస్థ పట్ల విధేయతగా ఉంటూ బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర వహించిన శ్రీనివాస్‌ను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసిన యాజమాన్యం స్వాతంత్ర్య వేడుకల్లో ఘనంగా సత్కరించింది. ఉత్తమ ఉద్యోగిగా సత్కారాన్ని అందుకోవటం తనకు గర్వకారణంగా ఉందని, ఇక ముందు కూడా రెట్టింపు ఉత్సాహంతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని అంటున్నారు చిప్ప శ్రీనివాస్.

ముఖ్యమంత్రి పథకాలు దేశానికే ఆదర్శం

కమాన్‌పూర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టే పథకాలు దేశానికే ఆదర్శమని డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరహస్వామి దేవాలయాన్ని శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారన్నారు. తెలంగాణ వస్తే ఏం వస్తుందని అన్న వారికి ఈ అభివృద్ధే సమాధానమన్నారు. రైతుల కోసం నిరంతరం విద్యుత్తు సరఫరాతోపాటు పెట్టుబడి కోసం ఎకరాకు నాలుగు వేలు వారి ఖాతాలో జమచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వచ్చే ఏడాది నుండి బడ్జెట్‌లో రైతులకు ప్రత్యేక నిధులు కేటాయించి ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీనికితోడు రైతు సమగ్రసర్వే కూడా చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు పెరిగాయని ఆరోపించారు. 60 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేసీఆర్ తన మూడు సంవత్సరాల పాలనలో చేసి చూపిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం కోసమే హరితహారం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఏడాదిలో 230 కోట్లు మొక్కలు నాటాలని, అందులో 100 కోట్ల మొక్కలు అడవిప్రాంతంలో, మిగిలిన 130 కోట్లు మొక్కలను గ్రామాల్లో నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 50 శాతం లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రతి ఆడపడుచు నీటికోసం బయటి వెళ్లకుండా ఆత్మగౌరవంతో బతకాలని, ఇంటింటికి నల్లా నీటిని అందిస్తున్నామన్నారు. ఎంపీపీ ఇనగంటి ప్రేమలత, జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, టీబీజీకెఎస్ ఉపాధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పీట్ల మంజుల గోపాల్, మంథని సర్పంచి పుట్ట శైలజ, మండలాధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆడేపు రమేష్, సర్పంచులు కొంతం సత్యనారాయణ, ఆకుల గట్టయ్య, ఎంపీటీసీలు దేవీ శ్రావంతి, గాదె అనురాధ తదితరులున్నారు.



పూజలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి

జగిత్యాల

రెవెన్యూ సర్వే వినియోగించుకోవాలి

రాయికల్, న్యూస్‌టుడే: రైతులు రెవెన్యూ సర్వేను వినియోగించుకోవాలని చంద్రప్రకాశ్ పేర్కొన్నారు. శనివారం రాయికల్ మండలంలోని రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకుడు ప్రసాద్, వీఆర్వో షకీల్, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగిత్యాలకు సినీనటి కవిత రాక

జగిత్యాల పట్టణం: లోకమాత పోచమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ప్రముఖ సినీనటి కవిత, సినీ నిర్మాత రమేశ్‌రాజా ఆదివారం రానున్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దేవస్థానానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సామూహిక కుంకుమార్చనలు ఉంటాయని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



కట్కాపూర్‌లో ఎంపీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఎంపీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం

రాయికల్, న్యూస్‌టుడే: ఎస్సారెస్పీ కాలువ పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసినందుకు తెరాస నాయకులు శనివారం ఎంపీ కవిత చిత్ర పటానికి రాయికల్ మండలంలోని కట్కాపూర్‌లో క్షీరాభిషేకం నిర్వహించారు. రాయికల్ మండలంలోని వీరాపూర్ నుంచి తాట్లవాయి. ధర్మాజిపేట్, కట్కాపూర్, దావన్‌పల్లి వరకు ఎస్సారెస్పీ కాలువ పునరుద్ధరణకు రూ. 1.50లక్షలు మంజూరు చేసిన ఎంపీ కవితకు రైతులు, తెరాస నాయకులు ఆమె చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ పడాల పూర్ణిమ మాట్లాడుతూ.. చివరి గ్రామాలకు నీరందక ఇబ్బందులు పడుతుండటంతో పలు మార్లు రైతులు, నాయకులు ఎంపీ కవిత దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు పడాల తిరుపతి, సర్పంచి పెండం రాధ, నాయకులు కాయితీ సంజీవ్, రెబ్బాసు మల్లయ్య, రాజేందర్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యం పూర్తి చేయాలి

రాయికల్,. న్యూస్‌టుడే: హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో బాలె శివాజి పేర్కొన్నారు. శనివారం రాయికల్ మండలంలోని మైతాపూర్‌లో హరితహారంపై గ్రామాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద హరితహారం మొక్కలు నాటాలని ప్రతి వారం మొక్కల పెరుగుదలకు నీటిని అందించాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ కూలీలు వేతనాల కోసం ఎంపీడీవో దృష్టికి తీసుకురాగా వెంటనే ఖాతాల్లో జమచేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గోపి మాధవి, తహసీల్దారు చంద్రప్రకాశ్, సర్పంచి గన్నె రాధ, ఎంపీటీసీ సభ్యురాలు తలారి నాగమణి, ఏపీఎం శ్రీనివాస చక్రవర్తి, ఏపీవో చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా రికార్డుల పరిశీలన

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రికార్డుల పరిశీలనలో భాగంగా రైతుల ఇంటింటికి వెళ్లి దస్త్రాలను పరిశీలించారు. మండలంలోని నాగునూర్, లచ్చక్కపేట, రంగపేట, రేచపల్లి, పెంబట్ల గ్రామాల్లో రెవెన్యూ అధికారులు రైతుల పాసు పుస్తకాలలోని వివరాలు, దస్త్రాలలోని వివరాల నమోదు చేసుకుని తప్పులను సవరించి రైతు నుంచి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో తహసీల్దారు వసంత, నాయబ్ తహసీల్దారు శ్రీనివాస్, సీనియర్ సహాయకులు మధుసూదన్‌రావు, రెవెన్యూ పరిశీలకులు వంశీకృష్ణ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులు రెవెన్యూ రికార్డులను సరిచూసుకోవాలి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా రైతులు రెవెన్యూ రికార్డులతో తమ పట్టాదారు పాసుపుస్తకాల వివరాలను సరిచూసుకోవాలని ఉపతహసీల్దార్ హకీమ్ అన్నారు. శనివారం శివాజీ నగర్‌లో జరుగుతున్న శుద్ధీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. మరో రెండు రోజులు శివాజీ నగర్‌లోనే రెవెన్యూ సిబ్బంది రికార్డుల తనిఖీని చేపడతారని రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. ఆర్ఐ ప్రసాద్, ఇన్‌ఛార్జి వీఆర్వో గయాసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అందని 'అభయం'

పింఛను కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు

సారంగాపూర్, న్యూస్‌టుడే:

మహిళా సంఘాలలోని 60ఏళ్లు నిండిన వృద్ధులకు అందించే అభయ హస్తం పింఛను గత కొన్ని నెలలుగా రాకపోవడంతో వృద్ధులకు ఎదురు చూపులే మిగులుతున్నాయి. ఎలాంటి ఆసరా లేని వారు ఆందోళన చెందుతున్నారు. కార్యాలయాల చుట్టూ తి రుగుతూ విసిగి వేసారుతున్నారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో అభయహస్తం పింఛన్ల పంపిణీ జాప్యంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఎనిమిది నెలలుగా ఎదరు చూపులు

జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని సారంగాపూర్, బీర్‌పూర్, రాయికల్, జగిత్యాల మండలాల పరిధిలో ఉండగా ఆయా మండలాల్లో 670 మంది అభయహస్తం లబ్ధిదారులు పింఛను పొందుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండి 18 నుంచి 60ఏళ్లు నిండిన మహిళలు అర్హులు. ఈ పథకం 2009లో ప్రారంభించగా సభ్యులు ప్రతి ఏటా రూ. 365 చెల్లించాల్సి ఉంటుంది. వీరికి 60ఏళ్లు నిండిన తర్వాత అభయ హస్తం పింఛను ప్రతినెల రూ. 500ల చొప్పున



స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు

చెల్లిస్తారు. గతేడాది వరకు అందించి ఈ ఏడాది నుంచి ఇప్పటి వరకు అభయ హస్తం పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. స్వశక్తి సంఘాల్లోని నిరుపేద మహిళలకు పలు రకాలుగా లబ్ధి చేకూరుతుండటంతో జిల్లా వ్యాప్తంగా 3656 మంది లబ్ధిదారులు ఉండగా జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో 142 మంది, రాయికల్‌లో 177 మంది, జగిత్యాలలో 351 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరందరికి ప్రతినెల అందించే రూ.500లు గత ఎన్నిమిది నెలలుగా అందకపోవడంతో ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు.

లబ్ధిదారులకు బీమా సౌకర్యం

ఈ పథకాన్ని 2009లో ప్రారంభించగా అప్పటి నుంచి ఈ పథకంలో పలువురు మహిళలు సభ్యులుగా చేరారు. సభ్యులుగా చేరిన మహిళలు ప్రతి ఏటా రూ.365 చెల్లించాల్సి ఉండగా వారికి బీమా సౌకర్యం ఉండటంతో సాధారణ మరణానికి రూ.30వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.75వేల పరిహారం అందించనున్నారు. పిల్లలకు ఉపకార వేతనాలు ఇవ్వడం పథకం ఉద్దేశం. ఒక్కో సభ్యురాలి ఇద్దరు పిల్లలకు ఏడాదికి రూ.1200ల చొప్పున నాలుగేళ్ల పాటు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు చెల్లించనున్నారు. పలు ప్రయోజనాలు ఉండడంతో సభ్యులుగా చేరి ప్రతి ఏటా డబ్బులు చెల్లిస్తున్నా.. పింఛను రాకపోవడంతో ఎదరు చూపులు తప్పడంలేదు. ఇప్పటికైనా అందేలా చూడాలని కోరుతున్నారు.

ఎనిమిది నెలలుగా ఎదురు చూస్తున్నాం: కొక్కు నర్సవ్వ, అభయహస్తం



అభయ హస్తం పింఛను కోసం గత ఎనిమిది నెలలుగా ఎదురు చూస్తున్నాం. ఇటు ఆసరా రాక, అటు అభయ హస్తం పింఛను రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది అవుతుంది. ఆసరా పింఛను లబ్ధిదారులకు రూ.1000 చొప్పున అందిస్తుంటే, అభయ హస్తంలో సభ్యురాలుగా ఉండి డబ్బులు చెల్లించినా మాకు అందించే రూ. 500లు కూడా ఎనిమిది నెలలుగా అందించడంలేదు.

నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నాం: పుల్లయ్య, ఎంపీడీవో



అభయ హస్తం లబ్ధిదారులకు అందించే పింఛను ప్రభుత్వం నుంచి విడుదల కాగానే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. గత కొద్ది రోజులుగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారుల చెల్లింపుల్లో జాప్యం అవుతుంది. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే వారి ఖాతాల్లో జమ చేయనున్నాం.

మట్టి గణపతులతో పర్యావరణానికి మేలు

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: మట్టి గణపతులతోనే పర్యావరణానికి మేలు చేకూరుతుందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పురాణిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు మట్టి గణపతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితికి ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని పూజలో గణపతి వద్ద ఉంచే పత్రి ఇందుకు నిదర్శనమన్నారు. రసాయనాలు కలిపిన రంగుల విగ్రహాలు వాతావరణాన్ని కాలుష్యంగా మారు



మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వర్లు

స్తున్నాయని వాటితో అనర్థాలు అధికమన్నారు. నవరాత్రుల్లో ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే వినియోగించాలని కోరారు. అంతకుముందు మట్టి ప్రతిమల తయారీపై విద్యార్థినులకు అవగాహన కల్పించడంతో పాటు తయారీ విధానం నేర్పించారు. ఎన్‌జీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి బాజోజు శ్రీనివాస్, ఎంఈవో నారాయణ, ప్రధానోపాధ్యాయులు శంకర్‌రావు పాల్గొన్నారు.

ప్రధానికి మనీఆర్డర్ చేసి నిరసన



మనీఆర్డర్ పత్రాలను ప్రదర్శిస్తున్న సిబ్బంది

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: తపాలా ఉద్యోగులు నిరసన నాలుగో రోజుకు చేరింది. శనివారం సమ్మెకొనసాగించి జగిత్యాల ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. 100 మంది సిబ్బంది రూ.1 చొప్పున ప్రధానమంత్రి పేరిట మనీఆర్డర్ తీసుకుని పంపించారు. కమలేష్ కమిటీ నివేదికను అమలు చేయాలని, 8 గంటల పనికల్పించి శాఖా ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తపాలా ఉద్యోగుల సంఘ నాయకులు కాంతారావు, శేఖర్‌గౌడ్, బోగ శరన్న తదితరులు పాల్గొన్నారు.

దుబ్బరాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండలం పెంబట్ల, కోనాపూర్‌లోని దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, కుంపటి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండ ఈవో కాంతారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు పొరండ్ల శంకరయ్య, సర్పంచులు తోడేటి శేఖర్‌గౌడ్, గుర్నాథం లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కొలపాక లక్ష్మీరాజం, ఉప సర్పంచులు బొమ్మకంటి అశోక్, అనంతుల స్వామి, తేలు రాజు, బొడ్డుపల్లి రాజన్న, గోపాల కిషన్ పర్యవేక్షించారు. ఆలయం ముందున్న స్థలాన్ని కొనుగోలు చేసేందుకు ఆయా గ్రామాల్లో భక్తుల నుంచి విరాళాలు సేకరించాలని నిర్ణయించారు.

గుట్ట రాజేశ్వరస్వామి ఆలయంలో..

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్, బీర్‌పూర్, కొల్వాయి గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగూర్‌లోని గుట్ట రాజేశ్వరస్వామి, లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ముక్కా శంకర్, కోనపల్లి అనిత, రంగు సులోచన, ఎంపీటీసీ సభ్యులు మాసర్థి జమున, చెట్ల జల, ఆలయ కమిటీ అధ్యక్షుడు దోసారపు బుచ్చన్న పాల్గొన్నారు.

ఘనంగా శనిత్రయోదశి వేడుకలు

కోరుట్ల పట్టణం, న్యూస్‌టుడే: కోరుట్ల పట్టణంలోని అయ్యప్పగుట్ట శ్రీశనీశ్వర ఆలయంలో శనివారం శనిత్రయోదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శని దేవుడికి ప్రత్యేక పూజలు, పుణ్యాహవాచనం, నవగ్రహ కలశ స్థాపన, హవనం జరిపారు. అనంతరం సామూహికంగా భక్తులు శనీశ్వరునికి 1008 లీటర్ల నువ్వుల నూనెతో అష్టోత్తర సహస్ర తైలాభిషేకాలు నిర్వహించారు. రాహు, కేతులకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గండ్ర రాజేందర్‌రావు, గురుస్వామి చిదురాల నారాయణ, అర్చకులు పాలెపు రాముశర్మ పాల్గొన్నారు.

జగిత్యాల

గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బీర్‌పూర్, న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు మరో రెండు రోజులు వర్షాలు ఉన్నందున గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు రాజేందర్ కోరారు. గోదావరి తీర ప్రాంత గ్రామాలైన రంగసాగర్, మంగెళ, కమ్మునూర్, చిత్రవేణిగూడెం, రేకులపల్లె, చిన్న కొల్వాయి గ్రామాలకు చెందిన ప్రజలు గోదావరి తీరంలోకి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నందున గోదావరిలో వరద పెరిగే అవకాశముందన్నారు.

ప్రణాళికా లోపం.. స్వచ్ఛతకు విఘాతం

ప్రారంభంకాని ఫాగింగ్... బ్లీచింగ్ వినియోగం అంతంతే ✦ పెరుగుతున్న దోమల బెడద

రాయికల్, న్యూస్‌టుడే: వర్షాకాలం వచ్చిందంటే చాలు గ్రామాల్లో రహదారులు బురదమయంతో పాటు మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలడానికి దారి తీస్తుంటాయి. అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రయత్నించడం లేదు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం...

రాయికల్ మండలంలో 27 గ్రామాలుండగా సుమారు 65వేల జనాభా ఉంది. ప్రతి పంచాయతీలో మురుగు కాల్వల్లో పేరుకున్న పూడిక తీయకపోవడంతో గ్రామాల్లో దోమలు తీవ్రమయ్యాయి. నీటిని నిలువ ఉంచకుండా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం లేదు. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాల వినియోగించడం లేదు. నిలిచిన నీటి గుంతలలో దోమలు వృద్ధి చెందకుండా నూనె బంతులు వదలడంతో పాటు ఇతర రసాయన మందులు పిచికారి చేయాలి. నీటి బావుల్లో బ్లీచింగ్ చల్లాల్సి ఉన్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. గత ఏడాది గిరిజన గ్రామాలతో పాటు మైతాపూర్‌లో చికిత్స పొందారు. విషజ్వరాలతో రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడంతో చికిత్స కోసం పట్టణాలకు తరలి వెళ్లాల్సి వస్తోంది. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న ఈ సమయంలో గ్రామాల్లో వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన కనీస పారిశుద్ధ్య చర్యలపై అధికారులు దృష్టి సారిస్తేనే రోగాల నివారణ సాధ్యమవుతుంది.


అల్లీపూర్‌లో నిలిచిన మురుగు నీరు

పంచాయతీకి రూ.7500 నిధులు మాత్రమే....

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణకు ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ అధికారుల సంయుక్త ఖాతాలో ఏడాదికి కేవలం రూ.7500 జమ చేస్తున్నారు. ఈ నిధులు పారిశుద్ధ్య నిర్వహణకు సరిపోవడం లేదు. పంచాయతీల ఆదాయం తక్కువగా ఉండటంతో ఇతర నిధుల నుంచి ఖర్చుచేయడం కష్టంగా మారింది. వ్యాధుల నివారణకు పారిశుద్ధ్య నిధులను ప్రభుత్వం పెంచడంతో పాటు పంచాయతీలకు ఫాగింగ్ యంత్రాలు, బ్లీచింగ్ తదితర సామగ్రి సరఫరా చేయాల్సి ఉంది.

దోమలు వృద్ధి చెందుతున్నాయి

- శ్రీకర్, రాయికల్



గ్రామాల్లో మురుగు కాల్వలు పూడిక తొలగించక పోవడంతో మురుగు పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. పందులు కాల్వల్లో, కాలనీల్లో సంచరిస్తూ అపరిశుభ్రతను పెంచుతున్నాయి. పందులను ఊరి బయటకు తరలించడంతో పాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేయాలి.

వ్యాధి నివారణ సూచనలు పాటించాలి

- శ్రీనివాస్, వైద్యాధికారి



దోమల నివారణకు ఇంట్లో ప్రతి ఒక్కరు వ్యాధి నివారణ సూచనలు పాటించాలి. ఇంట్లో దోమ తెరలను వినియోగించడంతో పాటు ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. దోమల వల్ల చికున్‌గన్యా, డెంగీ, ఫైలేరియా, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఇప్పటికే పంచాయతీలకు పారిశుద్ధ్య నిధులు జమ చేశాం. గ్రామాల్లో నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తాం.

పోతారం నుంచి పాదయాత్ర

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎల్లంపల్లి జలాశయం నీటితో కొడిమ్యాల మండలం పోతారం రిజర్వాయర్‌ను నింపాలన్న డిమాండ్‌తో ఈనెల 20, 21 తేదీల్లో పోతారం నుంచి జగిత్యాలకు పాదయాత్ర తలపెట్టినట్లు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న తెలిపారు. అన్ని ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఆదివారం పాదయాత్రను ప్రారంభించి సోమవారం జగిత్యాలకు చేరుకుంటామన్నారు. ఇందుకు ఏర్పాట్లు చేశారని, ప్రతిపక్షపార్టీల ప్రధాన నాయకులతోపాటుగా తెదేపా నుంచి రాష్ట్ర నాయకుడు మేడిపల్లి సత్యం, జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు తదితరులు పాల్గొంటారని, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొనాలని కోరారు.

విద్యార్థుల వివరాలను ఆధార్‌తో నమోదు చేయాలి

జగిత్యాల ధరూరుక్యాంపు, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1-10 తరగతులు చదువుతున్న విద్యార్థుల వివరాలను ఈనెల 31వ తేదీలోగా 'చైల్డ్‌ఇన్ఫో' వెబ్‌సైట్‌ద్వారా ఆధార్ నంబరుతో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సంచాలకులు ఆదేశాలు జారీచేశారన్నారు. ఆధార్‌తో నమోదు చేయని పాఠశాలల నిర్వాహకులపై చర్యలుంటాయన్నారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్ల జిరాక్సులను ఈనెల 21వ తేదీలోగా ఎంఈవో కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు.

'ఈనాడు' కథనానికి స్పందన

కందకం పూడ్చివేత

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండల పరిషత్తు కార్యాలయం ముందు మిషన్ భగీరథ పనుల కందకాన్ని అధికారులు పూడ్చివేయించారు. ఈనెల 18న 'ఈనాడు' జగిత్యాల పత్రికలో 'కార్యాలయాలు ఇలా.. లోపలికి వెళ్లేదెలా?' అనే కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిషత్తు కార్యాలయం ముందుకు కందకం ఉండి లోపలికి వెళ్లడం ఇబ్బందిగా ఉండటంతో ఎంపీడీవో పుల్లయ్య సంబంధిత భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు కార్యాలయం ముందున్న కందకాన్ని జేసీబీ ద్వారా పూడ్చివేయించారు.

ఘనంగా ఛాయాచిత్ర దినోత్సవం

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లా కేంద్రం పొన్నాల గార్డెన్‌లో శనివారం ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల ఫొటో, వీడియో గ్రాఫర్స్ మరియూ మిక్సింగ్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌కోసి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీలో వచ్చిన సాంకేతికతకపై మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాజుల మహేశ్, హరి స్టూడియో శంకర్, జలందర్, కార్యదర్శి మ్యాన మనోహర్, కస్తూరి రాకేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వాణిజ్యం: ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాలలోని శ్రీనిధి ఉన్నత పాఠశాలలో శనివారం ఛాయాచిత్ర ప్రదర్శన చేపట్టారు. ఫొటోగ్రఫీలో జాతీయస్థాయి అవార్డు గ్రహీత కడార్ల రామ్మోహన్ తీసిన చిత్రాలతో పాటుగా ఇతరత్రా ప్రముఖ చిత్రాలను ప్రదర్శించారు. ముసిపట్ల రాజేందర్, ఎస్.కె.అమీర్, నేరెళ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఛాయా చిత్రకారులు

రాయికల్ పట్టణం: మండల కేంద్రంలో ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఛాయాచిత్రకారులు పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించి బాణాసంచా కాల్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టెకోల భాస్కర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి ఆంజనేయులు, రవి. రంజిత్, రాములు, క్రాంతికుమార్, వేణు, మహేష్, శ్రీకాంత్, మురళి, సాయికుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మండపాల విద్యుత్తు కనెక్షన్ కోసం దరఖాస్తు చేయాలి

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: జగిత్యాలతో పాటుగా సబ్‌డివిజన్ పరిధిలో గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించే వారు విద్యుత్తు కనెక్షన్ నిమిత్తం ముందుగానే విద్యుత్తు శాఖ కార్యాలయంలో సంప్రదించి డబ్బులు చెల్లించాలని ఎన్‌పీడీసీఎస్ జగిత్యాల ఏడీఈ కె.అనిల్‌కుమార్ తెలిపారు. ఈనెల 25 నుంచి గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరగనున్నందున లోడ్ వివరాల ప్రకారం ఛార్జీలను చెల్లించాలన్నారు. ఒక కిలోవాట్‌కు రూ.1,406, 1-1.5 కేవీకి రూ.2,085, 1.5-2.0 వరకు రూ. 2,745, 2.0 కేవీ నుంచి పైన ప్రతి కేవీకి రూ.1,406 చొప్పున అదనసంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ ఛార్జీలను చెల్లించి రసీదులను పొందాలన్నారు. అనుమతిలేకుండా, అనధికారికంగా విద్యుత్తును వాడినట్లయితే ఉత్సవ కమిటీ, ప్రైవేటు ఎలక్ట్రీషియన్లు, సిరీస్ బల్బులు, మైకులు, స్పీకర్లు అమర్చేవారిపైనా విద్యుత్తు చౌర్యం సెక్షన్-135 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వివరించారు.

రహదారి విస్తరణ కుదించొద్దు

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: జగిత్యాలలోని యావర్‌రోడ్డును తప్పనిసరిగా విస్తరించాలని, కొందరి ఒత్తిడిమేరకు విస్తరణను కుదించొద్దని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కూర్మాచలం ఉమామహేశ్ కోరారు. శనివారం కార్యకర్తల సమావేశాన్ని జరిపి ఈ మేరకు జిల్లా అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలోఉంచుకుని నిబంధనల ప్రకారం రహదారిని విస్తరించాలని కోరారు. బోనగిరి లక్ష్మణ్, మెడపట్ల రాజేశ్, రాపర్తి వేణుగోపాల్, సురేశ్, మల్లేశ్ తదితరులున్నారు.

రెండు రోజులుగా ముసురు

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గత రెండు రోజులుగా ముసురుతో కూడిన వర్షం పడటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఉండగా నేడు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల రైతులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మురుగు కాల్వలు నిండి ప్రవహిస్తుండగా రాయికల్ పెద్ద చెరువులోకి క్రమంగా వర్షపు నీరు చేరుతోంది.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: జగిత్యాల శ్రీరామ్‌నగర్‌లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వామివారు, అమ్మవార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అలంకృతులను చేసిన మూర్తులకు వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ వేడుకను జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు ఉద్యమానికి టీపీఎస్‌యూ మద్దతు

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: భాగస్వామ్య పింఛను పథకం రద్దుచేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవు ఉద్యమానికి మద్దతు ప్రకటించినట్లు టీపీయూఎస్ నాయకులు అయిల్నేని నరేందర్‌రావు, వొడ్నాల రాజశేఖర్, బోనగిరి దేవయ్య, బోయిన్‌పల్లి ఆనందరావు తెలిపారు. సీపీఎస్‌ను రద్దుచేసేవరకు అన్ని కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియామకం

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జగిత్యాలకు చెందిన మోత్కూరి సుధీర్‌కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. సుధీర్ గతంలో ఉమ్మడిజిల్లా అధికార ప్రతినిధిగా, ప్రచార కార్యదర్శిగా వివిధ పదవుల్లో పని చేశారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS



POULTRY

ANCARE Nutraceuticals. A Growing Organization in the line of Poultry feed Additives & Nutritional Products Business, Hiring Business Executives with experience in similar field for Hyderabad, Shadnagar, Karimnagar, Tanuku & Anaparthi. Cont: 9866108778.



BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com



అడ్మిషన్స్: కరీంనగర్ పట్టణంలోని ప్రముఖ కళాశాలలో MBA మేనేజ్‌మెంట్ సీట్ల కొరకు సంప్రదించండి. సెల్: 73301 24127, 70976 72817.

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాండెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

HOME TUTIONS

School, Inter, B.Tech. పిల్లలకు Home Tuitions చెప్పబడును. Records రాయబడును. Female Tutors కావలెను. Cell: 80086 27077.



EYE



కరీంనగర్ మంకమ్మతోటలోని ప్రముఖ దుకాణంలో ట్యాలీ అకౌంట్స్ అనుభవం కలిగిన వ్యక్తి కావలెను. Cont. 98492 74276, 99497 59161.

ప్రముఖ DTH కంపెనీ Airtel Digital TVకి మండలాల వారీగా Technicians కావలెను. అవసరం అయితే ట్రైనింగ్ ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. Cell: 90001 81822, 99894 96804.

ఆధార్ కార్డ్ ఆధారంగా మనీ విత్‌డ్రా, డిపాజిట్ & మనీ ట్రాన్స్‌ఫర్స్ చేయుటకు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో RBL బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఏజెంట్స్ కావలెను. వినయ్. 95506 51174.

పాజిటివ్ హోమియోపతి హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ & సెక్యూరిటీ గార్డ్ కావలెను. అడ్రస్: కరీంనగర్. Contact: 92462 64622, 73375 57844.

ప్రముఖ హోల్‌సేల్ బట్టల షాపులో పని చేయుటకు M/F వర్కర్స్ కావలెను. అడ్రస్: V.G. గార్మెంట్, శనివారం మార్కెట్ రోడ్, ఓంసాయి టవర్స్, మానేరు గార్డెన్ పక్కన, గీతామందిర్ ఎదురుగా, KNR.

ప్రముఖ 2 వీలర్ షోరూం నందు పని చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన Receptionist (F), Sales Consultants (M/F), Office Boy & Washing Boy కావలెను. వివరాలకు: 97007 73144, 87901 58888.

కరీంనగర్ రాంనగర్‌లోని వాటర్ సర్వీస్ సెంటర్‌లో పని చేయుటకు M/F వర్కర్స్ కావలెను. రూం సదుపాయం కలదు. Cont: 77023 77333.

ప్రముఖ ఫైనాన్స్ & ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేయుటకు Good Looking కల్గిన B.Tech. & MBA (Any Graduation) Famale కావలెను. Only Office work. Good Salary. Cell: 91778 80559.

ఆర్థిక చింత మీ అంతుచూసే లోపే మీరే అంతుచూసేయండి. మార్కెటింగ్ రంగంలో వారానికి 35,000/- నుండి 70,000 వరకు సంపాదించుకునే అవకాశం. Cont: 7036042555

FACULTY / TEACHERS

Wanted Teachers to teach Pre/Primary and High School Physical Science. Fluency in English is must. Cont: SSV High School (GGP). Cell: 77299 88488, 76599 24513.



FLAT FOR SALE

KNRలోని బ్యాంక్ కాలనీ D.Mart వెనుకాల సాయి జ్యోతి రెసిడెన్సీలో 3BHK డీలక్స్ ఫ్లాట్ East & West 1750 S.Ft. గలవి గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. Cont: 94400 51501.

HOUSE FOR SALE

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా 2 1/2 గుంటల స్థలంలో 3 వైపుల రోడ్ G+2 బిల్డింగ్ అమ్మబడును. Cont: 94908 09088, 89777 80001.

శామీర్‌పేట దగ్గర విల్లాప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో (కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంక్) వెనకాల 230చ॥ గజాల విస్తీర్ణం గల ఇల్లు అమ్మబడును. వివరాలకు సంప్ర: 99857 14703.

LAND FOR SALE

KNR to జగిత్యాల రోడ్‌లో వెంకటాయిపల్లి స్టేజి వద్ద హైవే రోడ్‌కు 250 మీటర్ల దూరంలో సర్వీస్ రోడ్ ఫేసింగ్ ఆనుకొని 4 ఎకరముల భూమి అమ్మబడును. ఇండస్ట్రీస్‌కు, పౌల్ట్రీలకు, స్కూల్స్, కాలేజీలకు అనుకూలంగా ఉండును. (జగిత్యాల జిల్లా పరిధిలో కలదు). సంప్ర॥ 85002 09936/ 85002 2093.

AGRICULTURAL LANDS

మామిడితోట అమ్మబడును. జగిత్యాలలోని కొడిమ్యాల మండల్‌లోని నల్లగొండ గ్రామం దగ్గర అన్ని సౌకర్యాలతో కూడిన 500 చెట్లు గల మామిడితోట అమ్మబడును. సంప్ర॥ 07972435840, వాట్సాప్: 09890101339.



ఘట్‌కేసర్, ఉప్పల్, కీసర, రాంపల్లి, బీబీనగర్, హయత్‌నగర్, అవుషాపూర్, మేడిపల్లి, ఆదిబట్ల, కొంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతలలో ప్లాట్లు కొనబడును. ఫోన్: 9848505020

శ్రీ ఆదిత్య రియల్ ఎస్టేట్, గణేష్‌నగర్, కరీంనగర్ ఓపెన్ ప్లాట్లు/ ఇండ్లు/ అపార్ట్‌మెంట్ Flats/ వ్యవసాయ భూములు అమ్మేవారు/ కొనేవారు సంప్రదించగలరు. ✆ 94405 36331.

ఘట్‌కేసర్, శ్రీనిధి నెస్ట్, ఇంపీరియల్ పార్క్, కోజీపార్క్, పారడైజ్‌పార్క్, మనోరూప, వినూత్న, హరిహర్ష, ప్రైడ్‌హోమ్స్‌లలో ప్లాట్లు కొనబడును. Ph: 9849040195

FLAT FOR SALE

1000 Sft 2BHK Flat Is For Sale. Nr Swapna Dhaba Jagtial. Ready To Occupy With All Amenities. ✆ 8499911000

కరీంనగర్ టౌన్ జ్యోతినగర్‌లో శివ థియేటర్ దగ్గర 2BHK అపార్ట్‌మెంట్ Flat 1000Sft E/F కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 9491481236

శ్రీ వినాయక నిలయం, KNR మంకమ్మతోటలో కేవలం 15 ప్లాట్లతో కొత్తగా నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో రడీ టు ఆక్యుపై 3 BHK, 2 BHK, 1 BHK ప్లాట్లు అమ్మబడును. లోను సౌకర్యం కలదు. సెల్: 98486 32905.

కరీంనగర్ పట్టణంలోని హరిహరనగర్ రోడ్ నెం. 7 లో మారుతి రెసిడెన్సీలో Flat No. 301, 2 BHK, 900 Sq.Ft. గలది కార్ పార్కింగ్‌తో సహా అమ్మకమునకు కలదు. సెల్: 99596 80446.

Hyd ఉప్పల్ మెట్రో దగ్గరలో HMDA హౌసింగ్ ప్రాజెక్ట్ గేటెడ్ కమ్యూనిటీలో Indp. Villas & Duplex Houses అమ్మబడును. 80% బ్యాంక్ లోన్. Ph: 9505723911.

అల్కాపురి KNR NTR విగ్రహం దగ్గర రోడ్ నం. 6 లో పడమర ఫేస్ గల 30 ఫీట్ల రోడ్ 35x70 గల LRS కట్టిన ప్లాట్ అమ్మబడును. సెల్: 94404 04330.

HOUSE FOR SALE

2BHK Independent Houses @ 22.54 Lakhs Shamirpet at Genome Valley Companies HMDA Approved Avail PMAY benefits. ✆ 8374300345.

Uppal HMDA Housing Projects 20 Acres 230 Duplex & INDP Villas Near to Warangal Highway. 80% Bank Loan. ✆ 9700000171/8143697697.

KLR Venture P.No. 563 G+1 200 Sqyds 3200 Sft 5 BHK 2nd Phase HMDA Layout Near Medchal Busstop ✆ 9490691388/ 9247860530

Duplex Villas HMDA Gated @ Uppal Parvathapur. 22 Acres, 240 Villas, 100' Road, Nr. Banks, Schools, Shoppings etc. ✆ 9347170900

Wgl, గిర్మాజీపేట్‌లో 186 చ॥గ॥ సెమి కమర్షియల్ G+2 ఫ్లోర్స్ 1000 S.Ft. Each (112 గ॥ కన్‌స్ట్రక్షన్ ఏరియా 76 గ॥ పార్కింగ్) in Prime లొకేషన్. 9866097209.

KNR తీగలగుట్టపల్లి పాత నగునూర్ రోడ్‌లో గ్రీన్ హోమ్స్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 BHK, 1st & 2nd ఫ్లోర్స్‌లలో స్లాబ్ వేసి ఉన్న బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: సెల్: 96762 63807, 81064 75552.

ధర్మారం మండల కేంద్రములో మెయిన్ రోడ్డుకు హాస్పిటల్ బిల్డింగ్ 2225x3 స్లాబ్‌లు కలిగిన 3.70 గుంటల స్థలములో నిర్మించినది అమ్మబడును. Cont: 94402 10877, 84999 51939.

28 లక్షల 50 వేలకు B.B.నగర్ దగ్గరలో HMDA గే॥ కమ్యూనిటిలో Indp 2 BHK ఇంట్లో A/c, T.V, ఫుల్‌ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్. Ph: 9059959696

Good news for Retired People. మొదటిసారిగా బెంగుళూరు హైవే నందు కొత్తూరుకి దగ్గరలో ఇండిపెండెంట్ రిటైర్‌మెంట్ హోమ్స్ 200 sq yds లో 600 చ.అ. బిల్డింగ్ ఫర్నిచర్‌తో కలిపి కేవలం 13,50,000/- మాత్రమే Special Discount for Groups for 100 Customers upto 31st Aug-17. సంప్రదించండి ✆ 84648 50159.

రేకుర్తి గ్రా.ప. రోడ్‌లో SF 104 గ॥లలో నూతనంగా నిర్మించిన 3+1 బిల్డింగ్ అమ్మబడును & ఓపెన్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 89193 90609.

జమ్మికుంట పట్టణంలో హౌజింగ్‌బోర్డ్ సమీపంలో 26X45 వెడల్పు, పొడవుగల G+1 నివాసగృహం నెలకు Rs. 15000/- కిరాయి వస్తున్న ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రదించగలరు. Cell: 94922 06474, 99893 24232.

KNR హౌజింగ్ బోర్డ్ కాలనీలో సుభాష్ విగ్రహం దగ్గర Q.No. 207, MIG-I అమ్మబడును. ధర 19 లక్షలు. సంప్రదించగలరు. ✆ 96189 92971.

LAND FOR SALE

భూమి అమ్మబడును: KNR to HYD రోడ్‌కు ఇందిరానగర్ స్టేజి వద్ద ఉన్న 6-1/2 గుంటలు అమ్మబడును. సంప్ర॥ 98490 41415, 90000 78714.

సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండు నుండి 15 కి.మీ. దూరంలో కరీంనగర్ హైవేకు ఆనుకొని మజీద్‌పూర్ చౌరస్తా మేడ్చల్ క్రాస్ దగ్గర 23 ఎకరముల భూమి అమ్మకానికి కలదు. Cell: 9866122639, 8247369929.

జగిత్యాల హైవే రాణిపూర్ కార్నర్ 17 గుంటల ఖాళీ స్థలము అమ్మబడును. సంప్ర: సెల్: 81066 37737, 91774 53855.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Hyd- యాదగిరిగుట్ట దగ్గర్లో వంగపల్లి నుండి మోటకొండూర్ మండల హెడ్ క్వార్టర్స్ ఆనుకొని DTCP అప్రూవ్డ్ Plots చ॥గ॥ 1899/- స్పాట్ రి॥ వాయిదాల పద్ధతి కలదు. శ్రీనివాస్: 9348012357

శామీర్‌పేట కరీంనగర్ హైవే Facing ORR దగ్గరలో HMDA Approved Layout L.P.No 05/LoPlg/HMDA/ 2017, Nalsar, BITS కి దగ్గరలో గే॥కమ్యూనిటీ మరియు అన్ని Dev.తో 120, 200, 400 గ॥ల ప్లాట్లు Bank Loan Facility సంప్ర: 99080 17659.

రేకుర్తి ట్రినిటీ కాలేజీకి వెనుక SR హోమ్స్ ప్రక్కన 200, 173 గజాలు తూర్పు 30 Fts. Road గల ప్లాట్లు అమ్మబడును. KNR. 93464 52010.

హైదరాబాద్‌లో హయత్‌నగర్, బాటసింగారం, మౌంట్‌ఓపెర, తొర్రూర్, కోహెడ మజీద్‌పూర్, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945 / 9393523941

కరీంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ ప్రక్కన లారెల్ స్కూల్ ముందు 33'x60' సైజు గల ఉత్తరం ఫేస్‌కు 2 ప్లాట్లు మరియు 30'x50' సైజు గల 1 ప్లాటు కలదు. సెల్: 70326 57110.

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

కరీంనగర్ మార్కండేయనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్ డ్యాం దగ్గర పోలీసు అమరవీరులకు అలాట్ అయిన సేల్‌డీల్ గల 45x60 సైజు గల ప్లాటు అమ్మబడును. సంప్ర: సెల్: 98855 41999.

మేడ్చల్‌లో SAR Developers నందు HMDA Approved Layout లో ప్లాట్లు బ్యాంక్‌లోన్స్‌తో అమ్మబడును. శాంతాబయోటెక్ రోడ్ ✆ 9642841199 , 040- 29701199

కరీంనగర్ విద్యానగర్ యూనివర్సిటీ వద్ద S/F గల 1 గుంట ఓపెన్ ప్లాట్ అమ్మబడును. H.No., Tap, E/మీటర్, బోర్ కలదు. నో బ్రోకర్స్. Cont: 84990 64922.

Hyd లో హయత్‌నగర్, కుంట్లూర్, పసుమాముల, తారామతిపేట్,కోహెడ, మునగనూర్, తొర్రూర్, బాటసింగారం, తుర్కయంజాల్, ఆదిభట్ల,ఉప్పల్, ఘట్‌కేసర్‌ల్లో ప్లాట్లు కొన॥✆ 9346655211.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049.

ప్లాట్స్ అమ్మబడును. కరీంనగర్‌లోని ప్రతిమ హాస్పిటల్ దగ్గరలో 400 చ॥గ॥ NF&WF కార్నర్ మరియు నుస్తులాపూర్ ప్రియా మిల్క్ దగ్గరలో 240 చ॥గ॥ E/F ప్లాట్స్ అమ్మబడును. సెల్: 73826 97541.

పెద్దపల్లి జిల్లా భూమ్‌నగర్ క్లాస్ 1 లొకాలిటీలో ఉత్తరం ఫేస్‌తో కల్గిన 527 గ॥ 2 రోడ్లు కల్గిన ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98492 10517.

సప్తగిరి కాలనీ మాచర్ల గార్డెన్ 43 Ft. వెడల్పు మెయిన్ రోడ్ నందు సెమీ ఫినిష్డ్ ఇల్లు (51 lakhs) 196 చ॥గజాలు (Ground, 1st Floor, Slab) అమ్మబడును. KNR. Cell: 99879 09809.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కమాన్‌కు దగ్గర గల చీకురాయి రోడ్‌ను ఆనుకొని ఇల్లు కట్టుకొనుటకు సిద్ధంగా ఉన్న 154 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. సెల్: 97044 52414, 91547 66909.

KNR చింతకుంట స్టేజీ దగ్గర SBI మేన్ రోడ్‌కు అతి సమీపంలో ఉత్తరం ఫేస్ గల 33x76 సైజు గల ప్లాట్ అమ్మబడును. Contact: 94404 04330.

కరీంనగర్ కట్టరాంపూర్ మహాలక్ష్మి గుడి దగ్గర S/F గల 60 ఫీట్ల రోడ్‌కు ఆనుకొని 288 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. గుంటకు 13 లక్షలు Fix. Cont: 93938 66660.

KNR రేకుర్తిలో ఐ-హాస్పిటల్ దగ్గర సర్వే నెం. 140లో తూర్పు ఫేస్ 30 ఫీట్ల రోడ్‌కు 30'x60' (200 చ॥గ॥లు) సైజుగల ప్లాటు అమ్మబడును. ✆ 92469 37652/ 86396 64992.

SHOP FOR SALE

సిరిసిల్లలో అన్ని వసతులతో కూడిన మరియు మంచి రన్నింగ్ కండీషన్‌లో గల బేకరీ & టీ పాయింట్ ఫర్నీచర్‌తో సహా అమ్మబడును. సంప్ర: సెల్: 91778 27350.

LEASE/RENT

KNR మల్కాపూర్ రోడ్ PVR ఫంక్షన్ హాల్ ప్రక్కన 1st & 2nd ఫ్లోర్ బిల్డింగ్ లీజుకి/ రెంట్‌కు ఇవ్వబడును. (2100 Sft. స్థలం) సంప్ర: సెల్: 80083 30083.

KNR సివిల్ హాస్పిటల్ మంచిర్యాల చౌరస్తాకు అతి దగ్గరలో వోల్గ హాస్పిటల్ ప్రక్కన హాస్పిటల్స్, కమర్షియల్ పర్పస్ 2000 S.Ft. గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ లీజ్ (లేదా) Rentకి ఇవ్వబడును. Cont: 94400 42148.

WANTED

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766

LEASE/SALE

సూపర్ మార్కెట్ & బిల్డింగ్ లీజు/ అమ్మకం

హన్మకొండలోని గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లోని 270 ఫ్లాట్లతోపాటు ఇతరులకు సప్లయి చేస్తూ మంచి రన్నింగ్‌లో ఉన్న ఎయిర్ కండీషన్ గల సూపర్ మార్కెట్ మరియు బిల్డింగ్ వేరు వేరుగా గాని మొత్తం గాని లీజు లేదా అమ్మబడును.

వివరాలకు
9912151553
9849161881



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ Reasonable Price, Mahindra Logan DLS, 1.3K Driven 2008 Model, S Biege Colour, Insurance Available for more details ✆ 9100032923



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

రూ॥ 250/-లకే క్యాండిల్స్ & ధూప్‌స్టిక్స్ శిక్షణ. క్యాండిల్ మెటీరియల్‌తో పాటు ధూప్‌స్టిక్ మెటీరియల్ ఉచితం. ఇతర ఫీజుతో 9 రకాల ప్రొడక్ట్స్ నేర్పించబడును. GK క్యాండిల్స్, KNR. Cell: 83741 47277/ 91604 32855.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

FOR SALE

KNR లోని అన్ని షాపులకు అనుకూలంగా ఉన్న షాప్ ఫర్నీచర్ అమ్మబడును. గ్లాస్ పార్టీషన్, కౌంటర్, ర్యాక్స్. సంప్రదించండి. సెల్: 98481 37890.

LMD కాలనీ తిమ్మాపూర్ నందు ఫాస్ట్‌ఫుడ్ సామాగ్రి మరియు హోటల్ సామాగ్రి అమ్మబడును. Cont: 77026 73662, 98495 07178, 94403 45807.

BUILDING & CONSTRUCTION

కరీంనగర్‌లో మొట్టమొదటి సారిగా అతి తక్కువ ధరలో స్లాబ్ ఏరియాపై ఫీటుకు కేవలం రూ॥ 1100/- మాత్రమే. అతి తక్కువ సమయంలో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వబడును. Arclines Engineer & Builders. Cell: 70137 83817, 97003 58440.

COMPUTER EDUCATION

MULTIMEDIA

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకుపైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సులో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.

Examsలో ఫెయిల్లో అయ్యారా! ఐతే మల్టీ మీడియా, యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ కోర్సులలో జాయిన్ అవ్వండి. అతి తక్కువ ఫీజులతో కోర్సు నేర్పించి ఉద్యోగస్థులుగా చేస్తున్న సంస్థ. ★ఆనిమ్‌గురు ఆనిమేషన్, KNR. ✆ 92469 32939.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

SCHOOLS & COLLEGES

కార్పొరేట్ స్కూల్ స్థాపించుటకు పెద్దపల్లి జిల్లాలోని ముఖ్యపట్టణాల నందు బిల్డింగ్ రెంట్‌కు కావాలి. ప్రభుత్వ గుర్తింపు పొంది నడుపబడుతున్నా స్కూల్స్ ఉన్నా వాటిని కొనగలుగుతాము బిల్డింగ్స్ మాత్రం రెంట్‌కు తిసుకొంటాము ఆసక్తి గల వారు సంప్ర॥ ✆ 9133306715/ 9110750287.

TUITIONS

Tuitions: B.Tech, Diploma, Inter, 6th - 10th, Special Coaching for Detained Students. Ranckers Academy, Near Kaman. 73823 28246, 98667 97192.

PASS Tuitions: B.Tech., Diploma, 10th, Inter, Degree Pass Coaching for Supply & Detained (Individual Classes for all Sbj.) Near Womens Degree Clg., KNR. Cell: 80991 75743.

Navodaya/ Sainik (5th), 7th- 10th, Inter, B.Tech., Degree Coaching. Veenasri Tuitions, Bhagathnagar, KNR. Cell: 8096 729 219.

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

HOME NEEDS

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

TOLET

KNR మల్కాపూర్ రోడ్ కొత్తయాస్వాడ హరిహరనగర్ రోడ్ నెం. 7/Aలో గల డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును. Cont: 98665 69163.

KNR కోతిరాంపూర్‌లో పోచమ్మ గుడి దగ్గర 1650 Sft గల డబుల్ బెడ్‌రూం ఫ్యామిలీ పోర్షన్ Full Furnished, కారు పార్కింగ్ సౌకర్యం గలది అద్దెకివ్వబడును. No Owners. Contact Officials Only. ✆ 91602 24455.

KNR అపోలో రీచ్ హాస్పిటల్ ఎదురుగా కైలాస రెసిడెన్సి నందు Newly Painted అయినటువంటి 2 BHK Flat అద్దెకు ఇవ్వబడును. (కారు పార్కింగ్) సంప్ర॥ 98491 69284.

JOBS

Wanted MD Pediatrician or DCH for 15 yr. old 50 Bed Multi Speciality Hospital at Jagtial District. Contact: 91820 95551.

Required Auto Cad Drafsman, Should be Good with TS6 + Plus Attractive Salary, Cont: 9949612351.

WANTED LECTURERS IN REPUTATED DEGREE COLLEGE SUBJECTS: MATHS, COMPUTERS AND ZOOLOGY. CONTACT IMMEDIATELY: 98492 92341, 94407 43088.

Wanted (1) Office Incharge (M/F) Qly: Degree, 2 years experience in Accounts, (2) Technician Qly: ITI/Diploma in Electronics. Cell: 70752 63666. email: snmedicalsystem2014@gmail.com

బట్టల షాపులో పనిచేయుటకు అర్జంటుగా సేల్స్‌మెన్స్/ సేల్స్‌గర్ల్స్ & హెల్పర్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. శ్రీ మాధురి సిల్క్స్ & సారి సెంటర్, మదీన కాంప్లెక్స్ దగ్గర, ఉస్మాన్‌పుర, కరీంనగర్.

వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు (రిటైర్డ్ RTC) డ్రైవర్స్ & హెల్పర్స్ కావలెను. రిటైర్డ్ RTC డ్రైవర్లకు ప్రాధాన్యత కరీంనగర్. Contact: 79979 97129.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

కరీంనగర్‌లో ఆదర్శ మారుతి డ్రైవింగ్ స్కూల్లో పనిచేయుటకు మార్కెటింగ్ Ex M/F. Salary 5000 to 8000/- + Mobile+ Petrol + Incentive. మరియు డ్రైవర్స్ Salary 7000/-. సం॥ 85558 56622.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

ప్రముఖ కిడ్స్‌వేర్ మరియు టాయ్స్ షాపు నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌బాయ్స్ & సేల్స్‌గర్ల్స్ కావలెను మరియు హెల్పర్స్ కావలెను సంప్ర: 80960 80804.

కరీంనగర్‌లోని హాస్పిటల్స్‌కి స్థానిక సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 7500/- ESI + PF సౌకర్యం సివిల్ హాస్పిటల్ వెనుక మాక్స్‌క్యూర్ హాస్పిటల్ రఘురామ్ 96668 77880.

SBI LIFE, JAGTIALలో Unit Managers కావలెను ఏదైన డిగ్రీ, Salesలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత Salary, Incentives + Allowances. ఎక్కువ Service ఉన్నవారికి ఎక్కువ జీతం. Cell: 97046 63322.

భారతి జూనియర్ కళాశాల హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు వర్కర్‌లు (భార్యాభర్తలు) కావలెను. జీతము నెలకు రూ॥ 8,000/- Cell: 99086 45804.

శ్రీ గీతాభవన్ హోటల్‌లో ఫుల్‌టైమ్ పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం గల అకౌంటెంట్, స్టోర్ ఇంఛార్జ్, డిగ్రీ అర్హత గల స్వీట్‌హౌజ్ లేడీ క్యాషియర్ కావలెను. KNR. 91331 21000.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు Supervisors, Helpers, Incharges కావలెను. జీతం: 16,000+ O.T కలదు. రూం+ భోజనం ఫ్రీం. Cell: 81253 05238.

తెలంగాణ ఫిష్ వరల్డ్‌లో బండిమీద పనిచేయుటకు బాయ్స్ కావలెను. కరీంనగర్ ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి. సెల్: 84660 95630.

కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, Hydలో సెక్యూరిటీ గార్డ్స్ ASOలు కావలెను. 12 గం॥ జీ॥ 8 - 11,000/- Qly: SSC ఆపైన ✆ 9885657755/ 9885267755

పెద్దపల్లి జిల్లా పోతన కాలనీలో గల ప్రముఖ స్టోర్‌లో ప్యాకింగ్ & సేల్స్‌కు వర్కర్ (F), సేల్స్ & హోమ్ డెలివరీకి సేల్స్‌మెన్ కావలెను. జీ: 3,000 - 6,000/- . సంప్ర: సెల్: 84988 83661.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

LMD కాలనీలోని వాటర్ ప్లాంటులో పని చేయుటకు డ్రైవర్లు, వర్కర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత వసతి + భోజనం. సంప్ర: ✆ 98492 70875.

కరీంనగర్‌లోని గణేష్ బుక్‌స్టాల్‌లో పనిచేయుటకు ఆడ, మగ వర్కర్లు అర్జెంటుగా కావలెను. Temporary. Cell: 98493 41600.

కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన లేడీ రిసెప్షనిస్ట్ & పార్ట్‌టైం మార్కెటింగ్ వర్కర్స్ కావలెను. KNR. Cell: 720 720 4400.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

ఓన్ ప్లేట్ కార్ నడుపుటకు లైసెన్స్ కలిగి ఉండి అనుభవం గల వ్యక్తి కావలెను. Cont: Cell: 77317 51123, 98662 60014.

పల్లవి ఫ్యాబ్రిక్ క్లాత్ స్టోర్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. Add: మాంగల్య షాపింగ్ మాల్, BSNL office ప్రక్కన. Cont: 81211 73112.

కరీంనగర్‌లో వైష్ణవి టూ వీలర్ స్పేర్స్ & సర్వీస్‌లో పని చేయుటకు 2 లేడీ ఇంఛార్జిలు, (M) సూపర్‌వైజర్, మెకానిక్‌లు 4 కావలెను. మెకానిజం ఆసక్తి కలవారికి నేర్పబడును. సంప్ర: 98665 40917.

మహవీర్ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల 'x' Ray టెక్నీషియన్స్ & సిస్టర్స్ కావలెను. ఆకర్షణీయ జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు బయోడేటాతో సంప్ర: జగిత్యాల రోడ్, KNR. Cell: 96185 96180.

లక్ష్మీ గార్మెంట్స్‌లో పనిచేయుటకు (Male) వర్కర్స్ కావలెను. అడ్రస్ ఆశోక్‌నగర్ KNR. Cell. 98660 30739.

మా ఇంట్లోనే ఉండి ఇంటి పని, వంట పని చేస్తూ 3 1/2 సం॥రాల పాపను చూసుకొనుటకు ఆడ పనిమనిషి (ఆయా) కావలెను. 18-45 సం॥. భోజనం, వసతి కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం. సెల్: 97017 48879, 91774 14161.

హైద్రాబాద్‌లో నూతనంగా ప్రారంభంకానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా/ పని చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

మెడికల్ ఏజన్సీలో పనిచేయుటకు అనుభవంగల కలెక్షన్ బాయ్స్ & కంప్యూటర్ ఆపరేటర్ (అకౌంట్స్) Female కావలెను. సంప్ర॥ స్వస్తిక్ మెడికల్ ఏజన్సీస్, శాస్త్రీ రోడ్, కరీంనగర్.

ప్రముఖ ఏజన్సీలో TATA AC ఆటో నడుపుటకు బ్యాడ్జి లైసెన్స్ గల డ్రైవర్ మరియు సేల్స్‌మెన్ (MALE), కంప్యూటర్ ఆపరేటర్ (MALE) వెంటనే కావలెను. సంప్ర॥ 95505 60016.

BRN Multi Group of Marketingలో పని చేయుటకు మార్కెటింగ్ ఉద్యోగులు కావలెను. జీతం: 10,000 - 12,000/-. Cell: 96769 02032, 80742 02055.

లేపాక్షి లేడీస్ టైలర్స్‌లో పనిచేయుటకు స్టిచ్చింగ్‌లో అనుభవం కల్గిన వర్కర్లు (ఆడ/మగ) కావలెను. సంప్ర॥ టవర్ సర్కిల్, కరీంనగర్. ✆ 92909 29214.

వంటమనుషులు కావలెను. (ఆడ/మగ) కరీంనగర్‌లోని హోటల్‌లో పనిచేయుటకు మంచి అనుభవం కల్గినవారు సంప్రదించగలరు. ఆకర్షణీయమైన జీతం+ వసతి కల్పించబడును. ✆ 98850 40666/ 96527 78155.

KNR శ్రీ సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్ తరగతులకు సోషల్, ఇంగ్లీష్ బోధించుటకు ఉపాధ్యాయులు కావలెను. & అకౌంటెంట్ కావలెను. సంప్ర॥ ✆ 92478 79125/ 73861 30755.

ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. అర్హత DMLT/ MLT/ B.Sc. (MLT). స్థానికులకు ప్రాధాన్యత. సంప్ర॥ సాయి మానస డయాగ్నోస్టిక్స్, Opp: సివిల్ హాస్పిటల్, కరీంనగర్ ✆ 80087 41560.

శ్రీకాంత్ హోండా జమ్మికుంటలో పని చేయుటకు స్పేర్స్ ఇంఛార్జ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు వాషింగ్ బాయ్ కావలెను. సంప్ర॥ ✆ 77997 00253.

MARKETING / SALES

Wanted Marketing Executivtes for a Reputed Photo Albums Printing Digital Press, Two Wheeler Must. Karimnagar, Jagithyala Candidates Prefferable ✆ 8977077736/ 9100235553.

FACULTY / TEACHERS

Wanted Teachers for a reputed School in Karimnagar. Required Pre-Primary Mother teachers & English, EVs, Maths teachers for Primary. Contact: ✆ 76758 99099.

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

క్యూర్‌వెల్ హాస్పిటల్ వరంగల్ వద్ద పనిచేయుటకు ఫుల్ OBG స్పెషలిస్ట్ MD/ MS/ DGO కావలెను. సంప్ర: 9866565035/ 9440171175

హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల ICU నర్సులు, రిసెప్షనిస్ట్, వార్డుబాయ్స్, మెడికల్‌షాప్ బాయ్, ఆఫీస్ బాయ్ కావలెను. సంప్ర॥ పూర్ణలక్ష్మి న్యూరో సెంటర్, కోర్టుచౌరస్తా, కరీంనగర్. సెల్: 98492 09020.

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైలు ఢీకొని 60 గొర్రెలు మృతి



పట్టాల వెంబడి మృతి చెందిన గొర్రెలు

రామగుండం, న్యూస్‌టుడే: రామగుండం-రాఘవాపూర్ రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నం.278/6 వద్ద శనివారం ఉదయం దిగువ వైపునను వెళ్తున్న స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని సుమారు 60 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనపై రైలు లోకోపైలట్ రాఘవాపూర్ రైల్వే స్టేషన్‌మాస్టర్‌కు సమాచారం ఇచ్చారు. కాగా, గొర్రెల యజమానులకు సంబంధించిన వివరాలు తెలియలేదు. సమీప గ్రామాలకు చెందిన వారివి అయి ఉంటాయని భావిస్తున్నారు. ఈ సంఘటనపై తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని రామగుండం జీ.ఆర్.పి. పోలీసులు తెలిపారు.

అతిథి అధ్యాపకుల ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా బోధించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.కిషన్ తెలిపారు. కామర్స్, పొలిటికల్‌సైన్స్, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ యుజి, పీజీ అంశాల్లో 12 ఖాళీలున్నాయని అన్నారు. 55 శాతం ఉత్తీర్ణతను సాధించిన పీజీ అభ్యర్థులు అర్హులని, ఆసక్తి కలిగినవారు ఈనెల 24 తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేయాలన్నారు. వీరికి త్రిసభ్య కమిటీ ద్వారా ఈనెల 29న మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని, యూనివర్సిటీ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లిస్తామని వివరించారు.

ఒకే నంబరుతో రెండు వాహనాలు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనదారులు రవాణా శాఖకు పన్ను ఎగవేసేందుకు ఒకే నంబరుతో పలు వాహనాలు తిప్పుతుండగా జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్‌రావు తనిఖీల్లో గుర్తించి సీజ్ చేశారు. మెట్‌పల్లిలో టీఎస్-02-ఈఆర్-0196నంబరుతో ఉన్న తవేరా వాహనాన్ని ఒకే నంబరుతో రెండు వాహనాలు తిప్పుతుండగా వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇదే విధంగా జగిత్యాలకు చెందిన ఓ ప్రైవేట్ బస్సు సీజన్ లేదంటూ స్టాపేజ్ (వాహనాన్ని నడపను) పన్ను మినహాయింపు అనుమతి పొంది అద్దెకు తిప్పుతుండగా వాహనాన్ని సీజ్ చేశారు. ఇలా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జైలు శిక్ష కూడా ఉంటుందని వివరించారు. జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని కిషన్‌రావు తెలిపారు.

జగిత్యాల ప్రయాణ ప్రాంగణంలో బస్సుల వేళలు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు బయలు దేరు సమయాలను డిపో మేనేజరు హన్మంతరావు తెలియజేశారు. దూర ప్రాంతాలు, ముఖ్యప్రదేశాలకు వెళ్లే బస్సు వేళలు ఈ విధంగా ఉన్నాయి.

తిరుపతి: 11.30 గంటలకు, సాయంత్రం 4.30కు

చిత్తూరు: మధ్యాహ్నం 2.00 గంటలకు

బోరువాలి(ముంబయి): ఉదయం 10 గంటలకు

పామూరు(ప్రకాశం): మధ్యాహ్నం 1.00, 2.00లకు

గుంటూరు: ఉదయం 8 గంటలకు

షిర్డీ: 4.00 గంటలకు

భద్రాచలం: ఉదయం 4 గంటలకు, సాయంత్రం 6 గంటలకు

కాళేశ్వరం: ఉదయం 6 గంటలకు

శంషాబాద్ విమానాశ్రయం : ఉదయం 6.00, మధ్యాహ్నం 12.00, 1.45, 15.45 సాయంత్రం 6.15, రాత్రి 9 గంటలకు

హైదరాబాద్: ఉదయం 3.30 నుంచి రాత్రి 12.00 గంటలకు వరకు ప్రతి 30 నిమిషాలకో బస్సు

నిజామాబాద్: ఉదయం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకో బస్సు

వరంగల్: ఉదయం 4.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతి 15 నిమిషాలకో బస్సు

ధర్మపురి: ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9.15 వరకు ప్రతి 20 నిమిషాలకోక బస్సు

ధర్మారం: ఉదయం 5 నుంచి రాత్రి 8 వరకు 25 నిమిషాలకోక బస్సు

రాయికల్: ఉదయం 5.30 నుంచి రాత్రి 8.30 ప్రతి 20 నిమిషాలకో బస్సు

నీళ్లు అడిగి పుస్తెలతాడు అపహరణ



బాధితురాలు మల్లమ్మ

జమ్మికుంట, న్యూస్‌టుడే: ఇంటి ముందర ఊడుస్తున్న మహిళను తాగేందుకు నీళ్లు అడిగి, బంగారు పుస్తెలతాడును అపహరించిన ఘటన జమ్మికుంట ఎంప్లాయీస్ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలు వట్టెపల్లి మల్లమ్మ కథనం ప్రకారం.. ఇంటి ముందు ఊడుస్తున్న సమయంలో ఇద్దరు అపరిచిత వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చారు. వారిలో ఒకరు తాగేందుకు నీళ్లు కావాలని అడిగాడు. ఇంట్లోకి వెళ్లి నీళ్లు తీసుకురాగా మినరల్ నీటిని తాగనని తెలిపాడు. దీంతో కొళాయి నీటిని తీసుకువచ్చేందుకు ఇంట్లోకి వెళ్తున్నప్పుడు మెడపై ఉన్న మూడున్నర తులాల బంగారు గొలుసు లాక్కుని తాను తేరుకునే సరికే ద్విచక్ర వాహనంపై పరారయ్యారని బాధితురాలు మల్లమ్మ పేర్కొంది. స్థానిక పోలీసులు వివరాలు సేకరించారు. గొలుసు అపహరించిన గుర్తు తెలియని వ్యక్తులు ముసుగు ధరించి, ద్విచక్రవాహనంపై వచ్చినట్లు పలువురు చర్చిస్తున్నారు. గొలుసు అపహరించిన ప్రాంతంలో సీసీ కెమేరా లేకపోవటంతో, పోలీసులు అపరిచిత వ్యక్తులు ఏ ప్రాంతం నుంచి వచ్చారనే విషయమై ఆరా తీస్తున్నట్లు సమాచారం. బాధితురాలు గొలుసు అపహరణ ఘటనపై ఫిర్యాదు చేయలేదని పోలీసులు చెప్పారు.



స్వచ్ఛత..ఆహ్లాదం ప్రత్యేకత

జాతీయతకు నిత్య జనగణమన

జిల్లాల్లోనే మొదటి నమూనా ఠాణా జమ్మికుంట

హైటెక్ హంగులు

'ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తా చెదాదరం ఇక కన్పించదు.. ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే స్వచ్ఛత-ఆహ్లాదాన్ని ఇస్తుంది... పలు పనులకు వచ్చేవారి సమస్యలు తీర్చడంతో పాటు, మారుతున్న కాలానికి అనుగుణంగా జపాన్ తరహాలో అత్యాధునిక మార్పులను తీసుకొచ్చారు..స్వచ్ఛత-ఆహ్లాదమే లక్ష్యంగా ఠాణాలను ఆధునికీకరణకు కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారిచడంతో, కమిషనరేట్ పరిధిలోనే జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌ను ప్రథమ మోడల్ పోలీస్‌స్టేషన్‌గా ఏర్పాటు చేశారు. దాతల సాకరంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. మోడల్ స్టేషన్ ఏర్పాటుతో పాటు జాతీయత, దేశభక్తిని అలవరించేందుకు నిత్యం జనగణమన కార్యక్రమాన్ని పంద్రాగస్టు నుంచి స్థానికంగా పోలీసుల సహకారంతో కొనసాగుతోంది.

దేశభక్తి.. జాతీయతకు నిత్యం జనగణమన అలాపన..!!

కమిషరేట్ పరిధిలోని జమ్మికుంటలో గత నవంబరు నుంచి జాతీయ పతాకావిష్కరణ, జనగణమన జాతీయ గీతాలాపనను పోలీసులు నిర్వహిస్తున్నారు. ఐతే స్థానికుల్లో దేశభక్తి-జాతీయతను అలవర్చేందుకు స్థానికంగా 17 కూడళ్లలో పోలీసులు మైక్‌లను ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటలకు పోలీసులు ప్రసారం చేసే జనగణమన గేయం ప్రసారంతో స్థానికులు, బాటసారులు. వాహనాలపై వెళ్లేవారు, ఒక్కడివారు అక్కడే ఆగి జనగణమన అలాపన చేసి, వందనం చేస్తున్నారు.

న్యూస్‌టుడే, జమ్మికుంట, జమ్మికుంట గ్రామీణం

వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో భద్రత-రక్షణకు ప్రథంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సీపీ కమలాసన్‌రెడ్డి దృష్టిని సారించి, మూడు మాసాల కిందట స్థానికులతో అవగాహనకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కెమెరాల వినియోగం, ఫలితాలను వివరించారు. నేరాలు నియంత్రణ, గతంలో సీసీ కెమెరాల సాయంతో చేసిన పలు నేర సంబంధ ఘటనలను వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుతో దాతలు స్పందించారు. ఏసీపీ రవీందర్‌రెడ్డి, జమ్మికుంట సీఐ పి.ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించటంతో రూ42లక్షల వ్యయంతో 61 సీసీ కెమోరాల ఏర్పాటు సాకారమైంది. స్థానికంగా 61 ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు పోలీస్‌స్టేషన్‌ను ఆధునికీకరించారు.





మోడల్ పోలీస్టేషన్‌లో కొత్త హంగూలు..!!

పోలీస్టేషన్ ప్రాంగణంలో అడుగుపెట్టగానే మొక్కలతో పచ్చదనం.. రెపరెపలాడే జాతీయ జెండా..లోపలికి వెళ్లగానే మార్బుల్ ఫ్లోరింగ్, అందంగా తీర్చిద్దిన కార్యాలయాల గదులు, పనులకు వచ్చే వారికి వివరాలు తెలిసేలా సైన్‌బోర్డులు, వారు కూర్చునేందుకు మెత్తని కుర్చీలు. గోడలు, పైకప్పులు ఇలా ఎక్కడ గోడలకు మరకలు కన్పించవు...ఇక రికార్డులను అమర్చేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన కప్‌బోర్డులు, ప్రత్యేంగా ఏర్పాటు చేసిన కోర్టుగది, ఇలా ఒక్కటేమిటీ ప్రతి విభాగం ఆధునికీకరణతో మార్పులు చేశారు. ప్రాంగణంలో అందమైన టైల్స్‌తో అలంకరణతో నిర్మాణాలు చేయగా, ప్రత్యేకంగా మొక్కలను నాటి, గ్రీనరీని ఏర్పాటు చేశారు. సీఐ కార్యాలయం, రిసిప్షన్ కౌంటర్, ఎస్సైల కార్యాయాలు, పరిపాలన విభాగం, రైటరు, లాకప్ గదిని ఆధునీకీకరించారు. సీఐ నుంచి ప్రతి విభాగం వారీగా వారి పేర్లు, చిత్రాలతో సైన్ బోర్డును ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా విద్యుత్తు, పైకప్పు పుట్టితో తీర్చిదిద్దారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, పైఅంతస్థులో సీసీకెమెరాల దృశ్యాలను వీక్షించేందుకు కమాన్ కంట్రోల్‌గదిలో పర్యవేక్షిస్తుంటారు.

మోటరైజ్డ్ సీసీ కెమెరాలతో భద్రత...!!

దాతల చేయూతతో పట్టణంలో కెమెరాలను మోటరైజ్డ్ సాంకేతికతతో ఏర్పాటు చేశారు. ఫలితంగా రాత్రి వేళల్లోనూ దృశ్యాలను నిక్షిప్తం చేస్తాయి.

వాహనాల నంబర్లు, కదలికలను రికార్డు చేయటం ప్రత్యేకత. గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కిలో మీటరు దూరం వరకు దృశ్యాలను రికార్డు చేస్తాయి. రాత్రి సమయంలో వెలుతురు ఉండే స్పష్టతతో దృశ్యాలు నిక్షిప్తం అవుతాయి. సాఫ్ట్‌వేర్‌తో ఫేస్ డిటేక్షన్ చేసేందుకు వీలు ఉంటుంది.

నిత్యం పట్టణంలో జరిగే కార్యకలాపాలను సీసీ కెమెరాల దృశ్యాలను స్థానిక పోలీస్టేషన్‌లోని కమాన్ కంట్రోల్ గదిలోని 5ఎల్ఈడీల ద్వారా పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు.



జాతీయకు జనగణమన-దాతల సహకరంతో మోడల్ ఠాణా: పి.ప్రశాంత్‌రెడ్డి, సీఐ

సీపీ కమలాసన్‌రెడ్డి, ఏసీపీ ఇచ్చిన స్ఫూర్తితోనే జమ్మికుంట మోడల్ పోలీస్టేషన్ ఏర్పాటు సాకరమైంది. 61సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. రక్షణ, భద్రతకు భాసటను ఇస్తుంది. గతంలో పలు నేర పరిశోధనలో సీసీ కెమెరాలు ఉపయోగపడ్డాయి. వ్యాపార కేంద్రమైనే జమ్మికుంట ఠాణా మోడల్‌గా ఏర్పాటుతో ఫలితం ఉంటుంది. దేశీయత, జాతీయతను పెంపొందించేందుకు నిత్యజనగణమన ఈనెల 15 నుంచి జరుగుతుంది. కార్యక్రమాన్ని మంచి స్పందన ఉంది.



శుభ్రమైన ఇల్లు..పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యదాయకం. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దు. కుండీల్లోనే వేద్దాం. పాఠశాల, కళాశాలల్లో పరిశుభ్రతను పాటిద్దాం. భావి భారతావనికి సంపూర్ణ పారిశుద్ధ్యం అందిద్దాం. స్వచ్ఛభారత్‌లో అందరూ భాగస్వామ్యం కావాలి..

-ప్రధాని నరేంద్ర మోదీ

బడి.. స్వచ్ఛత ఒడి

మాలను అమలు చేసిన కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలంలోని ఆదర్శ పాఠశాల, తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలు జాతీయ స్థాయి పురస్కారాలను గెల్చుకున్నాయి. వచ్చే నెల 1న న్యూదిల్లీలో వాటికి ఈ పురస్కారాలతో పాటు రూ.50వేల నగదు బహుమతులను కేంద్రం అందించనుంది. ఈ నేపథ్యంలో ఆ పాఠశాలల స్వచ్ఛత కృషిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..



ఉమ్మడి జిల్లాకు మూడు జాతీయ స్వచ్ఛ్ విద్యాలయ పురస్కారాలు

గంగాధర ఆదర్శ పాఠశాల, తిమ్మాపూర్, అంబారి పేట ప్రభుత్వబడుల ఘనత

న్యూస్‌టుడే-కరీంనగర్ విద్యావిభాగం

అపరిశుభ్రతే అనారోగ్యానికి మూలం. పరిశుభ్రమైన పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు. ఇలాంటి స్వచ్ఛత కార్యక్రమాలు బాల్యం నుంచే అలవాటైతే వారే కాదు వారి కుటుంబాలు, సమాజం స్వచ్ఛతగా పరిఢవిల్లుతుంది.. కచ్చితంగా ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల స్థాయిలో చేపట్టి స్వచ్ఛ్ విద్యాలయాలుగా కేంద్రం అందించే జాతీయ స్థాయి పురస్కారాలతో ప్రత్యేకతను సాధించాయి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆ మూడు సర్కారు పాఠశాలలు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతలపై అవగాహన కల్పిస్తూ వాటిని అమలు పర్చేలా తీర్చిదిద్దుతూ ఆరోగ్యకరమైన పరిసరాలతో అపరిశుభ్రతకు దూరం చేశాయి .. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత.. పాఠశాలల పరిశుభ్రతలో స్వచ్ఛ కార్యక్ర



కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పరిశుభ్రంగా ఆవరణ



పరిశుభ్రమైన మరుగుదొడ్లు

సర్కారు బడుల్లో అరకొర సౌకర్యాలు విద్యార్థులను వెంటాడుతున్నాయి. నాలుగో తరగతి సిబ్బంది కొరత, మరుగుదొడ్లు, నీటి సదుపాయాలు వంటివి కొరతగానే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో అపరిశుభ్రత పరిసరాలు వాటిల్లో రాజ్యమేలుతున్నాయి. వర్షాకాలమే కాదు మిగిలిన సీజన్‌లలో వివిధ రకాల అనారోగ్య సమస్యలను బాలలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కేంద్రం స్వచ్ఛభారత్‌లో భాగంగా పాఠశాలల్లోని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా విద్యార్థులు, ఉపాధ్యాయుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో స్వచ్ఛ్ విద్యాలయ్ కార్యక్రమాలను గతేడాది ప్రారంభించింది. పాఠశాలల్లో పరిశుభ్రమైన నీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మల విసర్జన అనంతరం, భోజనానికి ముందు, తరువాత సబ్బుతో బాలలు చేతులు కడుక్కోవడం, వాటి ఉపయోగం-నిర్వహణ, విద్యార్థుల ప్రవర్తనలో మార్పు, సామర్థ్యాల నిర్మాణం అంశాలను సక్రమంగా అమలు పర్చేలా కార్యక్రమాన్ని చేపట్టారు. వీటిల్లో కృషి చేసి బడులకు స్వచ్ఛ గ్రేడ్లను ఇస్తూ పురస్కారాలకు అధికారుల బృందం ఎంపిక చేస్తారు. అన్ని అంశాల్లో మెరుగ్గా ఉన్న బడులతో పాటు ఒక్కో అంశంలో మెరుగైన వాతావారణాన్ని కల్పించే పాఠశాలలు కూడా పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. గత ఏడాది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 48 బడులకు జిల్లాస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ్ పురస్కారాలు అందించగా, 8 బడులకు రాష్ట్రస్థాయి స్వచ్ఛ్ విద్యాలయ్ పురస్కారాలు లభించాయి. వీటిల్లోని నాలుగు జాతీయ పురస్కారాలను అర్హత పొందగా తాజాగా అందులోని మూడు పాఠశాలలకు ఈ పురస్కారాలు దక్కాయి.

ఉపాధ్యాయులు, సర్పంచి సమష్టి కృషి..

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశుభ్రమైన పరిసరాలు, అందులోని బాలలు మంచి అలవాట్లతో నిలిపేందుకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కృషి చేయగా వారికి సర్పంచి తగినంత సహకారాన్ని అందించారు. విద్యార్థులకు సరిపడా, పరిశుభ్రంగా మరుగుదొడ్లను నిలుపుతూ మినరల్ తాగునీరు, చేతుల శుభ్రత కోసం సబ్బులను ఏర్పాటు చేశారు. పరిశుభ్రత పాటించేలా విద్యార్థులకు అలవాటు చేయడంతో పాటు చెత్తను పడేసేందుకు ప్రత్యేకంగా బుట్టలను ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల క్యాబినెట్ మిగిలిన విద్యార్థుల పరిశుభ్రత అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకాన్ని చూసుకునేలా వారిని ఉపాధ్యాయులు తీర్చిదిద్ది వారికి వెన్నింటి నిలిచారు. వర్షపునీరు వృథా గాకుండా ఇంకుడు గుంతను నెలకొల్పారు. ఆవరణలో చెత్తపడకుండా చూసుకునే, తొలగించే బాధ్యతలను బాలల క్యాబినెట్ పర్యవేక్షిస్తూ ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడేయవద్దన్న స్పృహను మిగిలిన బాలల్లో పెంపొందించి పాఠశాలలో ఆహ్లాద, ఆరోగ్యకరమైన వాతవరణానికి బాటలు పడిందని గతేడాది ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన బి.కిషన్ నాయక్ పేర్కొన్నారు. వీటికి సర్పంచి శైలజ తన వంతు సహకారాన్ని అందించారని చెప్పారు.

విద్యార్థుల్లో చైతన్యానికి ఉపాధ్యాయుల ఆలంబన

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని అంబారిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల్లో స్వచ్ఛ కార్యక్రమాలపై ముందు నుంచే ఉపాధ్యాయులు చైతన్యం కల్పిస్తూ భాగస్వామ్యం చేస్తున్నారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిలపడంతో పాటు వాటిని సక్రమంగా ఉపయోగించి అదే రీతిలో నిలిచేలా బాలలకు అవగాహన కల్పిస్తున్నారు. జడ్పీ ఛైర్మన్ తుల ఉమ అందించిన రూ.3.75లతో మరుగుదొడ్లను ఆధునికీకరించే పలు పనులను చేపట్టారు. సామాజిక అంశాలపై విద్యార్థులచే మిగిలిన విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నాటికలు వేయించారు. చేతులు కడుక్కనేందుకు నల్లాల సదుపాయాలను మెరుగ్గా తీర్చిదిద్దాతూ సబ్బులను ఏర్పాటు చేయడంతో పాటు తరగతి గదులు, ఆవరణల్లో చెత్త కోసం బుట్టలను నెలకొల్పారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించేలా ఎ బాలల కమిటీలను వేసి వారితో పర్యవేక్షిస్తున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం మిగిలే పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకండా కంపోస్ట్‌పిట్‌ను తవ్వించి అందులో వేయించడం వల్ల ఆవరణ పరిశుభ్రంగా నిలుస్తుంది. వర్షపు నీరు వృథాగాకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. మొక్కలు నాటి పెంచేలా బాలలకు బాధ్యతలను అప్పగించారు. స్వచ్ఛ కార్యక్రమాలతో మెరుగైన సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అవి, ఆవరణ పరిశుభ్రంగా నిలిచేలా చేయడంతో పాటు వ్యక్తిగతంగా మంచి అలవాట్లను అవవర్చుకున్నారని ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ దత్తత తీసుకున్న ఈబడిలో వీరందరికి కృషికి జాతీయ పురస్కారం రావడం సంతోషంగా ఉందన్నారు.



అంబారిపేట జడ్పీ ఉన్నత పాఠశాల



మధ్యాహ్న భోజనం అనంతరం మిగిలిన వ్యర్థాలను కంపోస్ట్ పిట్‌లో వేస్తున్న విద్యార్థులు

ఆది నుంచే స్వచ్ఛతలో 'ఆదర్శం...

గంగాధర మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మొదటి నుంచే స్వచ్ఛతకు శ్రీకారం చుట్టింది. ప్రిన్సిపల్ గోల్డీ బల్బీర్‌కౌర్, ఉపాధ్యాయులు ముందు చూపుతో వ్యవహరించి కొంత వ్యయాన్ని విరాళంగా అందిస్తూ స్వచ్ఛతకు బీజం వేశారు. విద్యార్థుల చేతుల శుభ్రత కోసం సబ్బులను వారు సొంతంగా కొని పెట్టడంతో పాటు దాన్ని ఆచరించేలా విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిలుపడంతో పాటు బాల, బాలికల కోసం 20 నల్లాలను నెలకొల్పడంతో పాటు 3 ఏళ్లుగా బాలలతో స్వచ్ఛ బ్రిగేడియర్‌ను ఏర్పాటు చేసి వారితో వీటిని పర్యవేక్షిస్తున్నారు. భోజనం ప్లేట్ల కోసం స్టాండ్‌లు, చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తరగతుల్లో, ఆవరణల్లో బుట్టల ఏర్పాటు, నెలసరి సమస్యలు ఎదుర్కొనే యుక్త వయస్సులోని బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్ల వాడకంపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని కాల్చి వేసేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి పర్యావరణాన్ని సంరక్షిస్తూనే ఆరోగ్య స్పృహను పెంచుతున్నారు. విద్యార్థులే స్వయంగా మొక్కలు పెంచుతూ వాటిని సంరక్షించేలా బాధ్యతలను తీసుకొని ఆవరణలోని చెత్తను కూడా తొలగించి ఆహ్లాదంగా నిలిపేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించేలా విద్యార్థులే పర్యవేక్షించుకునేలా ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలకు వచ్చే సమయం నుంచి ఇంటికి వెళ్లే వరకు విద్యార్థులు వరుసక్రమంలో వెళ్లే క్రమశిక్షణను అలవాటు చేసుకున్నారు. దీంతో ఆ పాఠశాలలో క్రమశిక్షణ, పరిశుభ్రత వెల్లివిరిస్తుంది. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషితో స్వచ్ఛతకు జాతీయ పురస్కారం లభించిందని ప్రిన్సిపల్ గోల్డీ బల్బీర్‌కౌర్ పేర్కొన్నారు.



ఆత్మ విశ్వాసం ... శిఖర సమానం


మామూలుగానే సూర్య నమస్కారాలు పదుల సంఖ్యలో చేయడం కష్టం.. కాని మైనస్ 15 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఏకంగా 108 సార్లు సూర్య నమస్కారాలు చేయడం అబ్బురపరిచే విషయం. ఈ అనితరసాధ్యమైన విషయాన్ని సాధించి చూపాడు ఓ తెలుగు కుర్రాడు. నేపాల్‌లోని ఎవరెస్టు బేస్‌క్యాంప్‌లో సముద్రానికి 5364 మీటర్ల ఎత్తులో మైనస్ 15 డిగ్రీల ఉష్ణోగ్రతలో 27 నిమిషాల్లో 108 సార్లు సూర్య నమస్కారాలు చేసి ఘనత వహించాడు. అంతేకాదు ఫైన్‌ఆర్ట్స్‌లో, యోగాలో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నాడు.

మెట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన మరిపెల్లి ప్రవీణ్ ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో మాస్టర్ డిగ్రీ చేశాడు. నాన్న లింగాగౌడ్ తన 13వ ఏటా, అమ్మ విజయ పదో తరగతి చదువుతున్న సమయంలో మరణించారు. పరిస్థితులు అనుకూలించక పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికి తన ప్రతిభతో ముందుకు సాగాడు. పదో తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. ఇంటర్మీడియట్‌ను మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేశాడు. ఆ తర్వాత ఆర్ట్స్ మీద ఉన్న ఆసక్తితో హైదరాబాద్ తెలుగు యూనివర్శిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్‌లో చేరాడు. అనంతరం 2007-09 వరకు ఫైన్‌ఆర్ట్స్‌లో అత్యుత్తమ యూనివర్శిటీ అయిన గుజరాత్‌లోని వడోదరలో మహారాజ సాయాజీరావు యూనివర్శిటీలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశాడు. ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో రాణిస్తూనే యోగాపై ఆసక్తితో వడోదరలోని యోగానికేతన్‌లో చేరి శిక్షణ పొంది యోగా శిక్షకుడిగా పనిచేస్తున్నాడు.

ఛాలెంజింగ్‌గా తీసుకుని..

చిత్రకారుడిగా పనిచేస్తూ తలనొప్పి, వెన్నునొప్పితో డిప్రెషన్‌లో ఉన్న ప్రవీణ్ 2009 నుంచి వడోదరలోని యోగానికేతన్‌లో చేరి యోగా సాధన చేయడం ఆరంభించాడు.



యోగాపై ప్రవీణ్ వేసిన చిత్రాల ప్రదర్శన

అప్పట్నుంచి అవి దూరమయ్యాయి. అక్కడే యోగానికేతన్‌లో యోగాపై శిక్షణ పొంది శిక్షకుడిగా మారాడు. ఆ తర్వాత సూర్య నమస్కారాలపై ఆసక్తి పెరిగింది. దీంతో నిత్యం సూర్య నమస్కారాలు చేయడం అలవాటు చేసుకున్నాడు. 2013 నుంచి నిత్యం 108 సార్లు సూర్య నమస్కారాలు చేయడం ఆరంభించాడు. మాములుగా భూమిపై సూర్య నమస్కారాలు చేయడం సాధారణమే అని, కాని సముద్రం కంటే ఎత్తులో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో సూర్య నమస్కారాలు చేయాలనే ఆలోచన వచ్చింది.



ఎవరెస్టు బేస్‌క్యాంప్‌పై సూర్యనమస్కారాలు చేస్తున్న ప్రవీణ్

దీంతో సాధన చేస్తూ సిద్ధమయ్యాడు. తన శరీరం, శ్వాస ఇవన్నీ సహకరిస్తాయా లేదా అని పరీక్షించుకున్నాడు. మొదటగా 2016 ఆగస్టు 30న హిమాచల్‌ప్రదేశ్‌లోని 4200 మీటర్ల ఎత్తు, మైనస్ 3 డిగ్రీల ఉష్ణోగ్రతలో మనీమహేష్ కైలాస్‌పై 30 నిమిషాల్లో 108 సార్లు సూర్య నమస్కారాలు చేసి అనుకున్నది సాధించాడు. తదుపరి నేపాల్‌లోని ఎవరెస్టు బేస్‌క్యాంపుపై దృష్టిసారించాడు.

27 నిమిషాల్లో.. 5364 మీటర్ల ఎత్తులో..

ఎవరెస్టు బేస్‌క్యాంప్ పైకి ఎక్కడం ఓ సాహసమే. కాని అక్కడికి చేరుకోవడమే కాదు మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో, ఆక్సిజన్ తక్కువగా ఉండే ప్రదేశంలో, మంచులో 108 సార్లు సూర్యనమస్కారాలు చేసి ఔరా అనిపించాడు ప్రవీణ్. నేపాల్‌లోని 5364 మీటర్ల ఎత్తులో మైనస్ 15 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న ఎవరెస్ట్ బేస్‌క్యాంప్‌పై సూర్య నమస్కారాలు చేయాలని వడోదర నుంచి నేపాల్‌లోని ఖాట్మండుకు వెళ్లాడు. అక్కడి నుంచి ఎవరెస్టు బేస్‌క్యాంపుకు గైడ్ సహాయంతో ఈ ఏడాది ఏప్రిల్ 15న బయల్దేరాడు. రోజుకు 6 నుంచి 10 కిలోమీటర్ల చొప్పున 8 రోజుల పాటు 63 కిలోమీటర్లు నడిచి అక్కడికి చేరుకున్నాడు. అంతదూరం నడిచి అలసటతో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో సూర్య నమస్కారాలు చేయడం సాధారణ విషయం కాదు. కాని ఏప్రిల్ 22న 27 నిమిషాల్లో 108 సార్లు సూర్య నమస్కారాలు పూర్తి చేసి అబ్బురపరిచాడు. నడిచివెళ్లిన 8 రోజుల్లో 14 సార్లు 108 చొప్పున మొత్తం 1,512 సార్లు సూర్య నమస్కారాలు చేస్తూ ముందుకు సాగానని ప్రవీణ్ పేర్కొన్నాడు. గంట కంటే ఎక్కువగా ఉండలేని ప్రదేశంలో శ్వాసను నియంత్రిస్తూ మంచులో లక్ష్యాన్ని సాధించానని తెలిపాడు. ఈ ప్రయాణం వెళ్లడానికి, రావడానికి 14 రోజుల సమయం పట్టిందని చెప్పారు.

పలువురి ప్రశంసలు

మైనస్ 15 డిగ్రీల ఉష్ణోగ్రతలో 108 సార్లు సూర్య నమస్కారాలు చేసిన ప్రవీణ్‌కు పలువురి నుంచి ప్రశంసలు లభించాయి. వడోదరలో అద్భుతాలను సృష్టించే వ్యక్తులను గుర్తించే దీపక్ ఫౌండేషన్ సెవెన్ హీరో ఆఫ్ వడోదరగా ప్రకటించింది. ఇదే కాకుండా ఫైన్‌ఆర్ట్స్‌లోనే రాణించి పలు అవార్డులు పొందాడు. 2009లో మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ లలితకళా అకాడమీ వారి నేషనల్ అకాడమీ అవార్డు అందుకున్నాడు. 2010లో బెంగుళూరులో హెచ్‌కే కేజ్రీవాల్ యంగ్ ఆర్టిస్ట్ అవార్డు, 2012లో ముంబాయిలో ఇన్‌లాక్స్ ఫైన్‌ఆర్ట్స్ అవార్డు పొందాడు. ఈ ఏడాది జూన్ 21న అంతర్జాతీయ యోగా డే రోజున 276 మందితో 108 సూర్యనమస్కారాలు చేయించాడు. 12 సంవత్సరాల వయస్సు నుంచి 76 సంవత్సరాల వయస్సు గల వారు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధులు దీనికి హాజరవగా, అందులో నమోదుకు అంగీకారం లభించినట్లు ప్రవీణ్ తెలిపారు.



కుటుంబ సభ్యులతో ....



ఆలయ ఆవరణలో భక్తులరద్దీ

ఆలయంలో కొనసాగిన భక్తులరద్దీ

వేములవాడ: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసి శీఘ్రదర్శనాలను అమలు చేశారు. భక్తులు ఉత్సాహంగా కోడెమొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సోమేశ్వర, బాలా త్రిపురా సుందరిదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయంలో క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు

అంజన్న సన్నిధి.. భక్తజన పెన్నిధి

మల్యాల, న్యూస్‌టుడే: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. చివరి శ్రావణ శనివారం కావడంతో వర్షం పడుతున్నా లెక్కచేయకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారితో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ప్రత్యేక దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. దంపతులు అభిషేకాలు నిర్వహించారు. ఏఈవో బుద్ది శ్రీనివాస్ పర్యవేక్షణలో అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూశారు.

అభివృద్ధి పనుల నాణ్యత గాలికి..

నాసిరకం పనులపై విచారణ జరిపించాలి : బండి సంజయ్


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బండి సంజయ్ కుమార్

కరీంనగర్ (మంకమ్మతోట), న్యూస్‌టుడే : నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేశారని, నాణ్యత లోపాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో భాజపా నగర కార్యవర్గ సమావేశం నగరశాఖ అధ్యక్షుడు బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజయ్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న రహదారుల అభివృద్ధి పనులు, ఎల్‌ఈడీ లైట్లు, పైపులైన్లు, మట్టి పనుల్లో నాణ్యత లోపించిందన్నారు. వినాయక చవితి పండుగకు ఇంకా కేవలం నాలుగైదు రోజులే సమయం ఉన్నా.. ఇప్పటి వరకు ఎలాంటి ముందస్తు పనులు ప్రారంభించలేదన్నారు. నగరంలోని అనేక రహదారులు అధ్వానంగా మారాయని, రహదారులకు అడ్డుగా ఉన్న విద్యుత్తు తీగలను తొలగించలేదని, వినాయక విగ్రహాలను మంటపాలకు చేర్చడమే కష్టంగా మారిందన్నారు. ఈ సమస్యలన్నింటిపై దృష్టి సారించాల్సిన బల్దియా యంత్రాంగం ఇప్పటివరకు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ విషయంలో అధికారులు తక్షణం స్పందించని పక్షంలో 22న బల్దియా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అధికారంలోకి రాక ముందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న తెరాస, ఈ ఏడాదైనా ఆ మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఎంఐఎం పార్టీ మెప్పు కోసం విమోచన దినోత్సవాన్ని నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 6న తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

పలు తీర్మానాలు : నగరంలో పార్టీ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని, నగర అభివృద్ధి విషయంలో రోజూ మంచినీటి సరఫరా, అంతర్గత రహదారులు, మురుగు కాల్వల నిర్మాణ విషయంలో అధికారులపై ఒత్తిడి తేవడానికి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు తీర్మానాలు చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సిటిజన్ ఛార్టర్ అమలు, నూతనంగా నిర్మించే ఇళ్ల నిర్మాణ అనుమతులు తదితర విషయాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రజల సమస్యలను తీర్చడానికి పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై తీర్మానంతో పాటు పలు తీర్మానాలు చేసి, ఆమోదించారు. సమావేశంలో పార్టీ నాయకులు దుబాల శ్రీనివాస్, బండ రమణా రెడ్డి, వి.సాయికుమార్, డి.సంపత్, ఎస్.రామరాజు, ఎం.డి.ముజీబ్, సంజిత్ సింగ్, ముప్పిడి సునీల్, మొండయ్య గౌడ్, చిట్టి బాబు, నవీన్‌కుమార్, యశోద, అనిత, విజయ్, నరేష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమల్లో తెరాస విఫలం

కరీంనగర్‌ను ఐటీ హబ్‌గా మార్చాలి

కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు


భాజపా నేతలను సన్మానిస్తున్న దృశ్యం

తెలంగాణ చౌక్, న్యూస్‌టుడే : తెరాస ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు అన్నారు. శనివారం కరీంనగర్‌లో ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే కరీంనగర్‌ను ఐటీ హబ్‌గా మార్చుతామని చెప్పిన తెరాస.. అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఇప్పటికీ ఆ దిశగా ఎలాంటి అడుగులు వేయలేదన్నారు. ఐటీ హబ్‌కు భూమి ఉన్నా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని.. ఐటీ హబ్ ఏర్పాటు చేస్తే అనేక ఐటీ పరిశ్రమలు రావడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. చొప్పదండిలో ఏర్పాటు చేస్తామని చెప్పిన లెదర్ పార్క్ ఇతర ప్రాంతాలకు తరలిపోయిందన్నారు. మూడేళ్లలో తెరాస ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని తామే చేస్తున్నామని కరీంనగర్ ఎంపీతో పాటు తెరాస నేతలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పెద్దపల్లి-నిజామాబాద్ రైల్వే లైను పూర్తి చేసిన ఘనత భాజపాకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కలల ప్రాజెక్ట్ అని చెప్పుకుంటున్న కొత్తపల్లి- మనోహరాబాద్ రైల్వే లైన్ కోసం భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తోందన్నారు. ఇంతవరకు కేవలం 29 కిలోమీటర్ల వరకు మాత్రమే భూసేకరణ జరిపిందన్నారు. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, 90 కొనుగోలు కేంద్రాల సంఖ్యను 160కు పెంచాలని జౌళి శాఖ మంత్రి స్మృతి ఇరానీని కలిసి విజ్ఞప్తి చేయగా ఆమె సానుకూలంగా స్పందించిందన్నారు. కరీంనగర్‌లో ఐటీ హబ్‌గా ఏర్పాటు చేసేవరకు ఉద్యమిస్తామన్నారు. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అన్నప్పుడు తమ పదవులకు కాంగ్రెస్ నాయకులు రాజీనామాలు చేసి ఎందుకు నిరాహార దీక్షలు చేపట్టలేదని, వైద్యకళాలను ఎందుకు మంజూరు చేయించలేదని ఆయన ప్రశ్నించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కన్నెబోయిన ఓదేలు, లింగంపల్లి శంకర్‌లను పార్టీ శ్రేణులు సన్మానించాయి.

వెల్‌నెస్ కేంద్ర భవనాన్ని పరిశీలించిన సీఈవో

కోర్టుచౌరస్తా, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టుల నగదు రహిత వైద్యం కోసం కరీంనగర్‌లో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ వార్డు భవనాన్ని ఈహెచ్‌ఎస్, జేహెచ్‌ఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ కె.పద్మ(హైదరాబాద్) శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, పింఛనుదారులు వారి కుటుంబ సభ్యుల నగదు రహిత వైద్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటించి భవనాలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ కేంద్రాల్లో వైద్యులు జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్, న్యూరాలజి, గైనకాలజిస్ట్, ఫిజియోథెరపీ వంటి వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఎక్స్‌రే, ఈసీజీ, రక్త పరీక్షలన్ని అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కేంద్రంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నారు. అందుబాటులో లేని వైద్యం, వైద్య పరీక్షల కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు ఇక్కడి వైద్యులే రెఫర్ చేస్తారన్నారు. గతంలో రోగికి ప్యాకేజీ ప్రకారం డబ్బులు చెల్లించేవారు. కానీ ఈ పథకంలో రోగికి ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలో 14 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. పాత జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లో 4 కేంద్రాలు, సిద్దిపేటలో ఒక కేంద్రాన్ని గుర్తించామన్నారు. నెల రోజుల్లో కరీంనగర్ వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభించి సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అందుకు అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య పరీక్షల నిర్ధారణ పరికరాలను సమకూర్చుకుంటున్నామన్నారు. సీఈవోతో పాటు వైద్య సిబ్బంది, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ ఆసుపత్రిలోని భవనాన్ని పరిశీలిస్తున్న సీఈవో

ముగిసిన జాతీయ స్థాయి కార్యశాల


ప్రయోగాలతో ప్రత్యక్ష పరిజ్ఞానం ఆర్జిస్తున్న విద్యార్థులు

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే : ఐఐటీ ఖరగ్‌పూర్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కార్యశాల శనివారం ముగిసింది.. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ప్రయోగాత్మక పరిజ్ఞానం ఆర్జించారు. ఆర్డినో కంట్రోల్ బోర్డు ద్వారా పలు రకాల సెన్సార్లను ఎలా అనుసంధానం చేయాలో తెలుసుకున్నారు. వాటికి సంబంధించిన ప్రోగ్రామింగ్ ద్వారా నియంత్రణ చేసే విధానం ప్రయోగాల ద్వారా నేర్చుకున్నారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాలను అంతర్జాలం ద్వారా నియంత్రించే విధానంపై సాధన చేశారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, సమన్వయకర్త డాక్టర్ ఎం.రమేశ్, జీఎస్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆధార్ వివరాల నమోదు తప్పనిసరి

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ఆధార్ వివరాలను త్వరితగతిన నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి పి.రాజీవ్ తెలిపారు. కరీంనగర్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న విద్యార్థుల ఆధార్ ప్రక్రియలో భాగంగా ఆయన శనివారం పారమిత పాఠశాలను సందర్శించి ఆధార్ వివరాల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ ఇన్ఫోలో విద్యార్థుల ఆధార్ వివరాలను పూర్తి స్థాయిలో నమోదును అన్ని పాఠశాలల యాజమాన్యాలు వేగవంతం చేయాలని సూచించారు. ఆధార్ నమోదు, వాటిల్లోని సందేహాలపై వివరించారు. కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ సెక్టోరల్ అధికారులు పి.రాజభానుచంద్రప్రకాశ్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య తిరుమలి

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయని ప్రభుత్వం

భగత్‌నగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పని చేయడం లేదని, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మేధావుల ఫోరం చైర్మన్ ఆచార్య తిరుమలి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో ప్రజా సంఘాలు, కుల వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటైన టీమాస్ ఫోరం ఆవిర్భావ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం మేధావులు, వృత్తిదారులు ఈ దిశగా ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో పోలీసు కర్రపెత్తనం నడుస్తోందని ఆరోపించారు. కొత్తగా ఏర్పాటైన టీమాస్ ఫోరం రాజకీయంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయాన్ని, విద్యను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నాయని గుర్తు చేశారు. కోర్టుల ఆక్షేపణతో అసమర్థ ప్రభుత్వం అన్న విషయం తేటతెల్లమవుతోందన్నారు. మార్కెట్‌లు దళారుల చేతుల్లోకి వెళ్లాయని, రైతుల చేతుల్లోకి వస్తేనే రైతు బాగు పడతాడని అన్నారు. టీమాస్ ఫోరం జిల్లా స్థాయిలో ప్రజా కమిటీలు వేసుకోవాలని సూచించారు. అనంతరం విస్తృత స్థాయిలో చర్చించాలన్నారు. కార్యక్రమంలో అచార్య గంట సుదర్శన్, టీమాస్ స్టీరింగ్ కమిటి రాష్ట్ర నాయకులు నాగయ్య, జాన్ వెస్లీ, శ్రీరాంనాయక్, తదితర ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.


లౌకిక, ప్రగతి శీల భావాలను అలవర్చుకోవాలి

భగత్‌నగర్, న్యూస్‌టుడే : యువత లౌకిక, ప్రగతి శీల భావాలను అలవర్చుకోవాలని భాకపా జిల్లా కార్యదర్శి కె.రాంగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకవర్గాలకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్ లాంటి సంఘ్ పరివార్ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారిన భాజపా సారథ్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామ్య విలువలను నాశనం చేస్తోందన్నారు. గోవధ నిషేధం పేరిట దళిత, గిరిజనులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. విదేశీ పెట్టుబడుల పేరుతో రూ.11 లక్షల కోట్ల ప్రజాధనాన్ని బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేసిందన్నారు. రూ.2లక్షల కోట్ల నిధులు మంజూరు చేస్తే దేశంలో 60 శాతం ఉన్న రైతులను ఆదుకోవచ్చన్నారు. కేసీఆర్ అధికారంలో మూడున్నరేళ్లు గడుస్తున్నా 1.07 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంలో తాత్సారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.మల్లేశ్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.మహేందర్, నాయకులు బి.యుగేందర్, పి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈనెల 27, 28 తేదీల్లో మొదటిసారిగా నిర్వహించనున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జాతీయ స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ కాయితీ శంకర్ కోరారు. శనివారం జగిత్యాలలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. దళిత్ శోధన్ ముక్తిమంచ్ పేరిట నిర్వహించనున్న సదస్సులకు జిల్లా నుంచి దళిత సంఘాల నాయకులు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దళితులు, బీసీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల శ్రేయస్సు కోసం, సాధికారత కోసం కులవివక్ష పోరాట సమితి కృషి చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సాధనకు అవిశాంత్ర కృషిచేయగా దళిత, గిరిజనులకు వ్యవసాయభూమి పంపిణీ, పేదలకు రెండుపడకల గదుల ఇళ్లు మంజూరు తదితరాలు తమ ముఖ్య డిమాండ్లలో ఉన్నాయన్నారు. అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్, మల్లెపల్లి రాజేశ్ ప్రవీణ్, రామ్ లక్ష్మన్, ఆంజనేయులు, వెల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పక్షులకు హైటెక్ ఉచ్చు


కొంపల్లె చెరువు వద్ద ఉచ్చు.. పక్కనే ఆకు కింద చరవాణి

మల్యాల, న్యూస్‌టుడే: కొందరు వేటగాళ్లు వన్యప్రాణులకు వినూత్న తరహాలో వలవేసి, పట్టుకొని చంపుతూ వాటి మాంసాన్ని అధిక ధరకు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే హైటెక్ ఉచ్చు వేసి వాటిని పట్టుకొంటున్న సంఘటన శనివారం 'న్యూస్‌టుడే' కెమేరాకు చిక్కింది. కొందరు యువకులు వివిధ రకాల పక్షులను పట్టుకోవడానికి ఉచ్చులు తయారు చేసుకొని, వాటిని కొంపల్లె చెరువు పక్కన అమర్చారు. పక్షుల అరుపులతో రికార్డు చేసిన చరవాణిని పక్కనే ఆకుల కింద ఉంచి, నిఘా వేశారు. చరవాణిలోని అరుపులను విని, పక్షులు అక్కడికి వచ్చి, ఉచ్చులో ఇరుక్కోగానే వాటిని తమ వెంట తీసుకొచ్చిన సంచుల్లో వేసుకొని వెళ్తుంటారు.

రహా దారుణం

నరకం చూపిస్తున్న ప్రధాన రోడ్లు

సీఎం గారూ.. మరోసారి వచ్చి చూడరూ!

సుందరీకరణ పనులు సాగదీత..

మరమ్మతులు లేవు.. పట్టించుకునే వారే కరవు

సీఎం వెళ్లిన రోడ్డు ఇదే..

జులై 12న కరీంనగర్ పర్యటన సందర్భంగా సీఎం కోతిరాంపూర్ మీదుగా సిక్కువాడీ నుంచి కలెక్టరేట్‌కు ఈ రహదారి నుంచే ప్రయాణించారు. ఆయన రాకముందు ఇదే గుంత వాహనదారులను ఇబ్బంది పెట్టిందని, ఆ ప్రాంతానికి చెందిన భూపేందర్‌సింగ్ తెలిపారు. సీఎం వచ్చే రోజు గుంతను సిమెంటు కంకర పొడితో నింపి కనిపించకుండా చేశారు. ఆయన వెళ్లిన తర్వాత సిమెంటు పొడి కొట్టుకుపోయి ప్రమాదకరంగా గుంత పడింది. రాత్రివేళలలో ప్రమాదాలకు గురవుతున్నారని, తామే ఒక కర్రకు వస్త్రం చుట్టి సూచికగా ఏర్పాటు చేశామని వివరించారు.



అసలే వికలాంగుడు: నగరానికి చెందిన అయిలయ్య ఒక కాలు లేక వికలాంగుడు.. రోజూ మూడు చక్రాల వాహనంపై రాకపోకలు సాగిస్తుంటాడు. నగరంలో తిరగాలంటే భయం వేస్తుంది. ఏ గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పుకొచ్చారు. రాత్రివేళలలో తిరిగి ప్రమాదానికి గురైతే నాలాంటి వారిని కాపాడేవారు ఎవరని ప్రశ్నిస్తున్నాడు.



ఈనాడు పరిశీలన

న్యూస్‌టుడే-కరీంనగర్ పట్టణం, కార్పొరేషన్

జిల్లా, మండల కేంద్రాలతో పాటు నగరాలు, పట్టణాల్లో సైతం రోడ్లన్నీ గుంతలు లేకుండా ఉండాలని.. తాను పర్యటించే సందర్భాల్లో కన్పిస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. గత నెలలో ఆయన పర్యటనకు ముందు గుంతలు పడిన కరీంనగర్ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారులను తాత్కాలిక మరమ్మతులు చేసి గుంతలు మాయం చేశారు. ఆయన వెళ్లిన నెల రోజులకే నగరంలోని ప్రధాన రహదారులన్నీ ఎక్కడ పడితే అక్కడ పెద్ద పెద్ద గుంతలతో నగరవాసులకు నరకం చూపుతున్నాయి. దాదాపు 14.5 కి.మీ మేర ఉన్న తారు రహదారులను అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈ విషయంపై శనివారం 'న్యూస్‌టుడే' దాదాపు రెండు గంటల పాటు పరిశీలన జరపగా రహదారులపై పెద్ద పెద్ద గుంతలు పడి వాహన చోదకుల నడ్డి విరుస్తున్నట్లు స్పష్టమైంది.

సుందరీకరణ పనుల్లో జాప్యం

నగర సుందరీకరణలో భాగంగా రెండేళ్ల కిందట ప్రారంభించిన పనులు కొలిక్కి రాకపోవడంతో ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. కోర్టు చౌరస్తా నుంచి ఆర్టీసీ వర్క్‌షాపు వరకు మెరుగ్గా ఉండగా మిగతా ప్రాంతాల్లోని రోడ్లు గుంతలు పడి దారుణంగా మారాయి. ఈ పనులను వెనువెంటనే పూర్తి చేయకపోవడం ఒక కారణమైతే.. కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయకుండా పూర్తిగా రహదారులను వదిలేస్తుండటం మరో కారణం.

మరమ్మతులపై నిర్లక్ష్యం

వర్షాకాలానికి ముందు గుంతలు పడి, ప్రమాదకరంగా మారిన రహదారులన్నింటిని ముందస్తుగానే మరమ్మతులు చేసుకోవాల్సి ఉండగా ఈ విషయాన్నే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఒక్క వర్షం పడితే చాలు చిన్న గుంత పెద్దగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఇప్పుడు మరమ్మతులు చేయాలంటే వర్షం అడ్డంకిగా మారుతోందని తప్పించుకునే పరిస్థితి..

సీఎం వస్తేనే పనులా?

నగర రహదారులు బాగు పడాలంటే మరోమారు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ నగరానికి రావాలని నగరవాసులు కోరుతున్నారు. అధికారులు ముఖ్యమంత్రి వస్తేనే పనుల్లో వేగం పెంచుతున్నారని, లేదంటే కనీసం కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మరమ్మతులు చేయిస్తాం -పి.సతీష్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీరు, ఆర్‌అండ్‌బీ

దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. వర్షాలు కురుస్తున్నందున సమస్య ఏర్పడింది. తగ్గగానే గుర్తించి పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.. కొత్త రోడ్లు కూడా వేయబోతున్నాం. తాగునీటి పైపులైను తొలగించడంతోనే పనులు ప్రారంభిస్తాం.



కమాన్ కూడలిలో సీఎం రాక సందర్భంగా సిమెంటుతో గుంత పూడ్చివేయగా మళ్లీ తయారైన గుంత



తెలంగాణ తల్లి విగ్రహం ఎదురుగా ప్రమాదకరంగా గుంతలు



కోతిరాంపూర్‌లో ఎక్కడికక్కడే లేచిపోయిన తారు.. ఏర్పడిన గుంతలు



అంబేడ్కర్‌కూడలికి ఎదురుగా కోతకు గురైన తారు రోడ్డు



రెండోవ ఠాణా ఎదురుగా ప్రమాదకరంగా...



ముకరంపురలోని వోడాఫోన్ షోరూం ఎదురుగా గుంతలు పడిన దృశ్యం



జ్యోతినగర్‌కు వెళ్లే కూడలిలో తారు రోడ్డు



బస్టాండ్ నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే రహదారి దుస్థితి

అడుగడుగునా గుంతలు

నగరంలో ప్రధాన రహదారులు అడుగడుగునా గుంతలు ప్రమాదకరంగా మారాయి. వర్షం పడితే చాలు ఆ గుంతలలో వర్షం నీరు నిలిచి ఏ గుంత ఎంత లోతులో ఉందో తెలియకుండా మారింది.

తెలంగాణ తల్లి విగ్రహం ఎదురుగా ఉన్న కూడలి చుట్టూ పూర్తిగా రహదారి చెడిపోయింది. వర్షం నీటితో గుంతలు నిండి ఉండటంతో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

కమాన్ కూడలిలో సిమెంటుతో తాత్కాలిక మరమ్మతులు చేయగా అదీ ఎక్కడికక్కడే ఊడిపోయింది.

హైదరాబాద్ వైపు కోతిరాంపూర్ రహదారి మొత్తం గుంతలమయమైంది.

ఐసీఐసీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న కూడలి ప్రమాదకరంగా కోతకు గురైంది.

సిక్కువాడీ చౌరస్తాలో నడి రోడ్డు గుంతలు పడగా ప్రమాదాలు జరగకుండా స్థానికులు వస్త్రంతో సూచిక ఏర్పాటు చేశారు. పోలీసు హెడ్‌క్వార్టర్స్ ఎదురుగా కలెక్టరేట్ కూడలి పొడవునా రోడ్డు మొత్తం పాడైంది.

ముకరంపురలోని వోడాఫోన్ స్టోర్ ఎదురుగా గుంత దగ్గరికి వచ్చే వరకు ఏర్పడదు.

రెండో ఠాణా ఎదురుగా తారు రోడ్డు కోతకు గురైంది.. సర్కస్ మైదానం పెట్రోల్‌బంకు ఎదురుగా రోడ్డు మొత్తం గుంతలు పడి బురదమయంగా మారింది.

కోర్టులో జ్యోతినగర్‌కు వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో తవ్వగా అక్కడ పెద్ద గుంత ఏర్పడగా.. కంకర తేలింది.

అంబేద్కర్ కూడలి నుంచి బస్టాండు వెళ్లే దారిలోనూ ఇదే పరిస్థితి.. కోర్టు చౌరస్తాలో దగ్గర దగ్గరే గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి.

మంచిర్యాల చౌరస్తాలోని మసీదు ఎదురుగా ఏర్పడిన గుంతలో మట్టి పోస్తుండటంతో ఆ ప్రాంతం ఎప్పుడు గుంతలమయంగా మారుతుంది. కార్ఖానగడ్డ వ్యవసాయ మార్కెట్ సమీపంలో రోడ్డుపై భారీగా గుంతలు ఉన్నాయి. వాహనాల వెనుక వచ్చిన చిన్న వాహనదారులు అదీ కన్పించకుండా పడిపోతున్నారు.

పొరుగు సేవల ఉద్యోగుల బదిలీలపై ఫిర్యాదు

భగత్‌నగర్ : బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహాల్లో పనిచేస్తున్న పొరుగు సేవల ఉద్యోగులను జిల్లా అధికారి అక్రమంగా డిప్యూటేషన్ల పేరిట బదిలీలు చేస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారంటూ తెలంగాణ సాంఘిక సంక్షేమ ఎస్‌డబ్ల్యూ, టీడబ్ల్యూ, బీసీడబ్ల్యూ అభివృద్ధి శాఖలు వసతి గృహ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.లక్ష్మినర్సయ్య, ఎం.సంజీవయ్య జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. పొరుగు సేవల ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు రాక ఇబ్బంది పడుతుంటే మరోవైపు డిప్యూటేషన్ పేరిట ఇష్టారీతిగా బదిలీలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో ధర్మపురి బాలిక వసతి గృహంలో కమాటిగా పనిచేస్తున్న నాగలక్ష్మిని కరీంనగర్ జిల్లాకు డిప్యూటేషన్‌పై బదిలీ చేశారని, కరీంనగర్ బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో పనిచేస్తున్న ఎం.డి.ఖాదర్‌ను మానకొండూర్ వసతి గృహానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారని వివరించారు. ఇలాగే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని బీసీ బాలికల వసతి గృహంలో పనిచేస్తున్న పద్మను కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు, వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తి బీసీ బాలికల వసతి గృహంలో పనిచేస్తున్న పుష్పను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు డిప్యూటేషన్ ఇచ్చారన్నారు. కరీంనగర్‌లోని బాలికల వసతి గృహానికి చెందిన శారదను జగిత్యాలకు, హుజూరాబాద్‌లో పనిచేస్తున్న అనసూర్యను శంకరపట్నంకు డిప్యూటేషన్ ఇచ్చి బదిలీలు చేశారని పేర్కొన్నారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

భారత జాతీయోద్యమం

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?

ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.

1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి

జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

Q&A I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.
Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English - వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ *COULD* is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

హాయ్! బుజ్జీ!

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...


చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!





జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్స్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.

■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.





విదేశం... విశేషం!



■ రోమ్, నపెల్స్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయొలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెస్ టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్స్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- సీఏ పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు. ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.



- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: జతను పట్టుకోండి: 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింత ఏమిటది: Back door చిలిపి ప్రశ్న: డ్రైవర్, కండక్టర్!

26 నుంచి రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో ఈనెల 26, 27 తేదీల్లో పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్, కరీంనగర్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోసం అంజయ్య, గడ్డల శ్రీనివాస్, రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి కొట్టె సదానందంలు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 26వ తేదీలోగా అమర్‌చంద్ కల్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఓపెన్ పోటీల్లో 20 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

నేడు అక్షరాస్యత పరీక్ష

ఉమ్మడి జిల్లాలో 10వేల మంది గుర్తింపు

సారంగాపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని అక్షరాస్యులు, బడి మధ్యలో బడి మానేసి, గత ఎన్ఐవోఎస్ పరీక్షల్లో సీ గ్రేడ్ సాధించని వారికి ఆదివారం అక్షరాస్యత పరీక్ష నిర్వహిస్తుండగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 10వేల మందిని గుర్తించి పరీక్ష నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సాక్షర భారత్ కేంద్రాల ద్వారా గ్రామాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది ఎన్ఐవోఎస్ పరీక్షలను నిర్వహించి ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రం అందిస్తారు. దీనికి 15ఏళ్లు దాటిన వయోజనులకు నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ (ఎన్ఎల్ఎంఏ) వారు ఎన్ఐవోఎస్ సంస్థ ద్వారా అక్షరాస్యత పరీక్ష నిర్వహిస్తున్నారు. ఇందులో గతంలో పరీక్ష రాసినప్పటికీ ఉత్తీర్ణత సాధించకుండా సీ గ్రేడ్ సాధిస్తే మళ్లీ రాత పరీక్ష నిర్వహిస్తారు. అంతేకాకుండా ఒక్కో సమన్వయకర్తకు 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు బాధ్యతలను అప్పగించారు. సమన్వయకర్తలు వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేదుకు అవసరమైన బోధన అందించగా, ఉమ్మడి జిల్లాలో 640 మంది వయోజనులు ఉత్తీర్ణత సాధించకుండా సీ గ్రేడ్ వారు ఉండగా, 9360 వయోజనులు సాక్షరభారత్ ద్వారా పరీక్ష రాయనున్నారు. ఈనెల 20న అన్ని గ్రామ పంచాయతీ, సాక్షర భారత్ కేంద్రాలలో పరీక్షలను నిర్వహిస్తున్నారు.

ఇన్‌ఛార్జి న్యాయమూర్తిగా కృష్ణమూర్తి

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లా రెండో అదనపు న్యాయమూర్తిగా ఎం.కృష్ణమూర్తి శనివారం బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల అదనపు జిల్లా రెండవ న్యాయమూర్తి రంజన్‌కుమార్ స్థానంలో కరీంనగర్ మూడో అదనపు న్యాయమూర్తిగా ఉన్న కృష్ణమూర్తికి బాధ్యతలు అప్పగించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ.6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ.2:00)
ఆయుష్ (మ.2:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ క్రర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^{0}, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360^{0}, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^{0}, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

maa: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్ట్లిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: **ఉదయం:** 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు.

1. మిరపనాట్ల సమయంలో మెలకువలు
2. జీవాల్లో మెరుగైన పునరుత్పత్తికి యాజమాన్యం
3. ఆయిల్ పామ్‌లో గెలకుళ్ళు నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



సైలేజి (పాతర గడ్డి): పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు

పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.



రకాలు: మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంఎస్ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

ఎరువులు : హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను అఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

అంతరకృషి : పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.



గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యూమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యూమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యూమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.



జగిత్యాలలో నీటిమయమైన గంజ్‌రోడ్డు



జగిత్యాల బ్రాహ్మణవీధిలో



లక్ష్మీదేవిపల్లెలో పంటపొలాల్లో పారుతున్న వరద నీరు

భారీవర్షం.. వీధులు జలమయం

జగిత్యాల ధరూరుక్యాంపు, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణంలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దాదాపుగా రెండు గంటలపాటు వర్షం కురవడంతో మురుగుకాలువల నిండుగా వర్షపునీరు పారి రహదారులపైకి వచ్చింది. ప్లాస్టిక్ కవర్లు, ఖాళీ బాటిళ్లు, కొబ్బరిబొండాలు, పాతదుస్తులు తదితరాలు మురుగుకాలువల్లో చిక్కుకుని నీటిపారుదలకు అడ్డుగా ఉండటంతో పలుప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపైకి వచ్చింది. రహదారులపైనా వర్షపునీరు పారడంలో పాదచారులు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. చింతకుంట వాడ, గంజ్‌రోడ్డు, సార్గమ్మసంది, బుడగజంగాల కాలనీ, మోతెరోడ్డు, టవర్‌ప్రాంతం, నాగేంద్ర కాలనీ, ఇతరత్రా శివారు కాలనీల్లో వర్షపునీటితో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

పొంగిన వాగులు.. నిండిన కుంటలు

సారంగాపూర్ : సారంగాపూర్ మండలంలో శనివారం కురిసిన భారీ వర్షానికి కుంటలు, వాగులు పొంగి పొర్లాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కుంటల్లో జలకళ సంతరించుకుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం నమోదు కాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. సారంగాపూర్ మండలం అర్పపల్లిలోని పటేల్ కుంట, సారంగాపూర్‌లోని హిమ్మత్‌రావు కుంటలోకి వరదనీరు వచ్చి చేరడంతో కళకళలాడుతున్నాయి. మండలంలోని లక్ష్మీదేవిపల్లెలోని ఒర్రెలు పొంగి పొర్లడంతో పొలాల్లో వరద నీరు వచ్చి చేరి ఇసుక మేటలు పెట్టాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు సారంగాపూర్ మండలంలో 13.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారుల పేర్కొన్నారు. ఇప్పటి వ్యవసాయ బావులలో ఉన్న నీటితో 80శాతం వరి నాట్లు వేయగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మరింత పెరగనుంది.



సారంగాపూర్ కుంటలో జలకళ

నర్సరీల నిర్వాహకులు అనుమతి తీసుకోవాలి

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లాలో ఉద్యాన నర్సరీలు, కూరగాయల నర్సరీలను నిర్వహించేవారు తప్పనిసరిగా ఉద్యానశాఖ నుంచి లైసెన్సు తీసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి జె.ప్రతాప్‌సింగ్ సూచించారు. నర్సరీల నిర్వహణపై ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసిందని, ఇందుకు అనుగుణంగా నిర్వాహకులు అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో మామిడి మొక్కలను విక్రయించేవారిలో ఇద్దరు లైసెన్స్‌లను తీసుకోగా మిగిలిన పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను విక్రయించే యజమానులు వెంటనే లైసెన్స్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. లైసెన్స్ తీసుకోనివారిపై తగిన చర్యలుంటాయని పేర్కొన్నారు.

38వేల మందితో హరిత రక్షక దళాలు

డీఆర్డీఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ

సారంగాపూర్, న్యూస్‌టుడే: నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతలను హరిత రక్షక దళాలకు అప్పగించామని, జిల్లాలో ఇప్పటి వరకు 38వేల మందితో దళాలు ఏర్పాటు చేసినట్లు డీఆర్డీఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని నాగునూర్, పోతారంలో నర్సరీలను పరిశీలించారు. అనంతరం క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో 1.35కోట్ల మొక్కలను నాటడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు జిల్లాలో 75.48లక్షల మొక్కలను నాటినట్లు తెలిపారు. అన్ని నర్సరీలలో మొక్కలు అందుబాటులో ఉండగా అదనంగా జిల్లాలో 9లక్షల టేకు, 1.85లక్షల నీలగిరి, 95వేల మామిడి మొక్కలను నాటేందుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 38వేల మందితో హరిత రక్షక దళాలను ఏర్పాటు చేయగా వారికి గుర్తింపు కార్డులను అందించనున్నామని వారు ప్రతి బుధవారం వారి పరిధిలో నాటిన మొక్కలను పరిశీలించి వంద శాతం బతికేలా పర్యవేక్షిస్తారని, అంతేకాకుండా కూలీల చెల్లింపులు, నీటి వసతి కల్పించేలా పర్యవేక్షిస్తారన్నారు. గతేడాది నాటిన మొక్కలలో చనిపోయిన వాటి ప్రదేశాల్లో తిరిగి మొక్కలను నాటి నీటి వసతి కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా డీఆర్డీఏ సెర్ఫ్ ద్వారా 94శాతంతో 15.84లక్షల మొక్కలను నాటారన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న మొక్కల నాటే కార్యక్రమం మరింత వేగవంతం చేసి ఈనెల చివరి వరకు లక్ష్యం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం ఓదెల గంగాధర్, సాంకేతిక సహాయకులు మహేష్, శ్రీలత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



నాగునూర్‌లో మొక్కలను పరిశీలిస్తున్న ఏపీడీ లక్ష్మీనారాయణ

వర్షంలో భక్తుల ఇక్కట్లు...

మల్యాల, న్యూస్‌టుడే: చివరి శ్రావణ శనివారం నాడు దాదాపు 30 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకొన్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎడతెరపి లేకుండా ముసురు పడుతున్నా లెక్కచేయకుండా తరలివచ్చిన భక్తులు తలదాచుకోడానికి నానా ఇబ్బందులు పడ్డారు. కొండపై బస చేసేందుకు గదులు లభించక క్యూలైను పక్కన సేదతీరుతూ, వంట చేసుకోవడానికి తంటాలు పడ్డారు. ఆలయానికి వెళ్లే దారిలో సీసీ రోడ్డుపై ఏర్పడ్డ గుంతలో వర్షపు నీరు నిలవడంతో ఆ దారి మట్టి రోడ్డులా బురదమయంగా మారింది. అందులో నుంచి నడిచి వెళ్లడానికి భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. ఆలయ పరిసరాల్లో కూడా వర్షం కారణంగా అపరిశుభ్రంగా మారాయి.



క్యూలైను పక్కనే వంట చేసుకోవడానికి భక్తుల తంటాలు

డిసెంబర్‌లోగా 'మిషన్ భగీరథ'

కలెక్టర్ డాక్టర్ శరత్

జగిత్యాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదేశించారు. శనివారం మంచినీటి విభాగ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 224 కోట్లతో చేపట్టిన అంతర్గత పైపులైన్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవసరమైతే ఎక్కువ మంది గుత్తేదారులను గుర్తించి టెండర్లు కాని గ్రామాలను అప్పగించి ఒప్పందం చేసుకోవాలన్నారు. డిసెంబర్ నాటికి ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటి కోసం గోదావరి జలాలను అప్పగించాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పైపులైన్ల కోసం తవ్విన రహదారులను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా మంచినీటి విభాగ అధికారి రాంచందర్, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

